ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి


తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -151 పేజీలు - 08 వెల - 04/- శుక్రవారం 21 మార్చి 2025

# జాబ్ క్యాలెండర్‌తో పాటు..
# కారుణ్య నియామకాలు

- ఏడాదిలోనే 59వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత మాది
- కారుణ్యనియామకాలపై గతంలో నిర్లక్ష్యం చేశారు
- నిరుద్యోగులను మోసం చేసినందుకే బీఆర్ఎస్ ఓటమి
- మిస్ వరల్డ్ పోటీలతో హైదరాబాద్‌కు పేరుతో పాటు బిజినెస్
- బిల్డ్ నౌ పోర్టల్ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్

హైదరాబాద్,, ఆంధ్ర ప్రగతి మార్చి20:
సీఎం పదవి చేపట్టడం కన్నా.. జడ్పీటీసీగా గెలిచినప్పుడే ఎక్కువ ఆనందం కలిగిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మొదటిసారిగా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన 'ప్రజాపాలనలో కొలువుల పండగ' కార్యక్రమంలో ఆయన పాల్గొని 'బిల్డ్ నౌ పోర్టల్'ను ప్రారంభించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, పురపాలక శాఖల్లో కారుణ్య నియామకాలకు సంబంధించి 922 మందికి నియామక పత్రాలు అందజేశారు మిగతాది 2లో...





# ఎస్సీ వర్గీకరణ అమలుకు
# ముందడుగు

## ఎస్సీ వర్గీకరణపై మాట నిలబెట్టుకుంటున్నాం : అసెంబ్లీలో సీఎం చంద్రబాబు ప్రకటన

**ఏపీ అసెంబ్లీలో చర్చ - కీలక ప్రసంగం చేసిన సీఎం చంద్రబాబు**

అమరావతి, ఆంధ్ర ప్రగతి మార్చి20:
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను అమలు చేసే దిశగా సామాజిక న్యాయం కోసం తమ నిబద్ధతను నిరూపించుకుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అసెంబ్లీలో పేర్కొన్నారు. అంబేద్కర్, జగజ్జీవన్ రామ్, మహాత్మ జ్యోతిబా పూలే, ఎన్టీ రామారావు వంటి మహనీయులను స్మరించుకుంటూ ఎస్సీ వర్గీకరణను ముందుకు తీసుకువెళుతున్నామని, ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్నామని ప్రకటించారు. ఎస్సీ వర్గీకరణ ప్రతిపాదనపై ఏపీ అసెంబ్లీలో చర్చ సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రసంగించారు.
జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సైతం ఎస్సీ వర్గీకరణ ఆవశ్యకతను స్పష్టం చేశారని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సామాజిక న్యాయంలో భాగంగా ఎస్సీలకు వర్గీకరణ చేయాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారని చంద్రబాబు వెల్లడించారు మిగతా 2లో...



## ఐ అండ్ పీఆర్ మాజీ కమిషనర్ విజయకుమార్ రెడ్డికి
# ఏసీబీ నోటీసులు




**వచ్చే వారం విచారణకు రావాలంటూ..**
**ఈ మెయిల్ ద్వారానే కాక హైదరాబాద్‌లోని ఆయన నివాసానికి నోటీసులు**
**నిబంధనలకు విరుద్ధంగా కోట్ల రూపాయల ప్రకటనలు జారీ చేశారన్న ఆరోపణలు** 2లో

# ఎస్సీవర్గీకరణ హీరోలు
## మందకృష్ణ, చంద్రబాబు

- వారిద్దరి వల్లనే వర్గీకరణకు న్యాయం దక్కింది
- మందకృష్ణ గుండె ధర్యం మాదిగలకు బలం
- ఎస్సీవర్గీకరణ చర్చలో పవన్ కళ్యాణ్

అమరావతి, ఆంధ్ర ప్రగతి మార్చి20:
ఎస్సీ వర్గీకరణ ఈ స్థాయి వరకు వచ్చిందంటే మందకృష్ణ మాదిగ, ఏపీ సీఎం చంద్రబాబు కారణమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణపై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. మిగతాది 2లో...



# ఐపిఎస్ అభిషేక్ మహంతికి ఊరట
## క్యాట్ ఆదేశాలపై 24 వరకు హైకోర్టు స్టే



హైదరాబాద్,
ఆంధ్ర ప్రగతి మార్చి20:
ఐపీఎస్ అధికారి అభిషేక్ మహంతికి హైకోర్టులో స్వల్ప ఊరట లభించింది. ఏపీలో రిపోర్టు చేయాలంటూ డీవోపీటీ జారీ చేసిన ఉత్తర్వులపై ఈనెల 24 వరకు స్టే విధించింది. తెలంగాణలో ఐపీఎస్‌గా విధులు నిర్వహిస్తోన్న అభిషేక్ మహంతిని ఏపీలో రిపోర్టు చేయాలని గత నెలలో డీవోపీటీ ఆదేశాలు జారీ చేసింది. ఈ ఉత్తర్వులను సవాల్ చేస్తూ అభిషేక్ మహంతి కేంద్ర పరిపాలనా ట్రైబ్యునల్ క్యాట్‌ని ఆశ్రయించారు. మిగతా2లో...

## ఛత్తీస్‌ఘడ్‌లో మరోమారు
# కాల్పుల మోత

**పలువురు మావోలు మరణించినట్లు సమాచారం**



2లో

# ప్రజాప్రతినిధుల సాంస్కృతిక ప్రదర్శన

## ఆకట్టుకున్న రఘురామ దుర్యోధన పాత్ర

**బాలచంద్రుడి వేషధారణలో మంత్రి కందుల దుర్గేశ్**
**చప్పట్లతో అభినందించిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్**



2లో

# సభకు రాకుండా..
# సంతకాలు చేయడం సబబేనా

**దొంగల్లాగా రావాల్సిన అవసరమేముంది**
**దొగతనంగా సంతకాలు చేసి వెళితే ఎలా**
**ప్రజలు ఎన్నుకుంది ఇందుకేనా?**
**వైకాపా సభ్యుల తీరుపై స్పీకర్ అసహనం**



3లో

# చిరంజీవికి యూకె పార్లమెంట్ సన్మానం

- లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ పుస్కారం అందచేత
- చిరుకు తమ్మడిగా పుట్టినందుకు గర్విస్తున్నా
- అన్నయ్యకు అబినందనలు తెలిపిన పవన్ కళ్యాణ్

హైదరాబాద్, ఆంధ్ర ప్రగతి మార్చి20:ప్రముఖ నటుడు చిరంజీవిని హౌస్ ఆఫ్ కామన్స్ యూకే పార్లమెంట్‌లో ఘనంగా సత్కరించారు. లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ పురస్కారాన్ని ఆయనకు ప్రదానం చేశారు. నాలుగున్నర దశాబ్దాలుగా సినిమాల ద్వారా కళారంగానికి, సమాజానికి చేసిన సేవలకుగానూ చిరంజీవికి ఈ గౌరవం దక్కింది మిగతాది 2లో...



# బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ పై పోలీసులు సీరియస్

- రానా, విజయ్ దేవరకొండ సహా పలువురు నటులపై కేసు
- 25 మందిపై కేసు నమోదు చేసిన మియాపూర్ పోలీసులు
- అరెస్టు భయంతో దేశం వదిలి పారిపోయిన యూట్యూబర్లు

హైదరాబాద్, ఆంధ్ర ప్రగతి మార్చి20:
తెలుగు రాష్ట్రాల్లో బెట్టింగ్ యాప్స్ వ్యవహారం మరింత ముదురుతోంది. ఈ యాప్స్ ను ప్రమోట్ చేసిన వారిపై తెలంగాణ పోలీసులు సీరియస్ గా దృష్టి సారించారు. ఇప్పటికే పదకొండు మంది సెలబ్రిటీలు, సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్లపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు. మిగతాది 2లో...



ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# చిరంజీవికి యూకె పార్లమెంట్ సన్మానం

(మొదటి పేజి తరువాయి)

యూకే అధికార లేబర్ పార్టీ ఎంపీ నవేందు మిశ్రా ఆధ్వర్యంలో ఈ వేడుక జరిగింది. పార్లమెంట్ సభ్యులు సోజన్ జోసెఫ్, బాబ్ బ్లాక్‌మాన్ తదితరులు పాల్గొన్నారు. దీనికి సంబంధించిన వీడియోలు, ఫొటోలు వైరల్ అవుతున్నాయి. గతేడాది.. చిరంజీవికి గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డు, ఏయన్నార్ జాతీయ పురస్కారం, ఇంటర్నేషనల్ ఇండియన్ ఫిల్మ్ అకాడమీ (ఐఫా)– 'అవుట్ స్టాండింగ్ అచీవ్‌మెంట్ ఇన్ ఇండియన్ సినిమా' గౌరవం దక్కిన సంగతి తెలిసిందే. 156 సినిమాలు, 537 పాటలు, 24 వేల స్టెప్పులతో ప్రేక్షకులను విశేషంగా అలరించినందుకు ఆయన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకున్నారు. అక్కినేని నాగేశ్వరరావు శత వసంతాల వేడుకల్లో భాగంగా ఆ అవార్డును స్వీకరించారు. గతేడాదే.. దేశంలో రెండో అత్యున్నతమైన పద్మ విభూషణ్ పురస్కారాన్ని అందుకున్నారు. యూకే పార్లమెంట్‌లో ఘనంగా సత్కరించిన విషయం తెలిసిందే. సినీ, సేవా రంగాల్లో విశేష కృషి చేసిన చిరంజీవికి జీవిత సాఫల్య పురస్కారం అందించింది. చిరుకు ఈ పురస్కారం రావడంపై పవన్‌కల్యాణ్ ఆనందం వ్యక్తంచేశారు. ఆయనకు తమ్ముడిగా పుట్టినందుకు గర్వంగా ఉందన్నారు. ఈ పురస్కారం చిరంజీవి కీర్తిని మరింత పెంచిందన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ పెట్టారు. సాధారణ మధ్యతరగతి ఎక్సైజ్ జ్ కానిస్టేబుల్ కుమారుడిగా జీవితం మొదలుపెట్టి.. స్వశక్తితో, కళామతల్లి దీవెనలతో మెగాస్టార్‌గా ఎదిగారు. నాలుగున్నర దశాబ్దాలుగా ప్రపంచవ్యాప్తంగా అభిమానులను అలరిస్తున్నారు. ఎన్నో అవార్డులు సొంతం చేసుకున్నారు. ఆయనకు తమ్ముడిగా పుట్టినందుకు ఎప్పుడూ గర్వంగా ఉంది. ఆయన్ని అన్నయ్యగా కంటే తండ్రి సమానుడిగా భావిస్తాను. నేను జీవితంలో ఏం చేయాలో తెలియక, అయోమయం లో ఉన్న పరిస్థితుల్లో నాకు మార్గం చూపించిన వ్యక్తి మా అన్నయ్య. నా జీవితానికి హీరో చిరంజీవి. తన సేవాగుణంతో ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచారు. తాను ఎదగడమే కాకుండా తన కుటుంబంతో పాటు మరెంతోమంది ఎదుగుదలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా సాయం చేశారు ప్రతిభ ఉంటే ఎవరైనా ఏ రంగంలోనైనా రాణించవచ్చు అనడానికి ఉదాహరణగా నిలిచారు. చిరంజీవి సమాజానికి అందించిన సేవలకు గాను కేంద్ర ప్రభుత్వం పద్మ పురస్కారం కూడా అందించింది. తనకు యూకే పార్లమెంట్ జీవిత సాఫల్య పురస్కారాన్ని అందించిన వార్త నాకెంతో సంతోషాన్ని కలిగించింది. ఈసందర్భంగా చిరంజీవికి నా అభినందనలు తెలియజేస్తున్నాను. భవిష్యత్తులో మరిన్ని పురస్కారాలు అందుకొని మా అందరికీ మార్గదర్శిగా ఉండాలని కోరుకుంటు–న్నాను. ఆ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించిన యూకే అధికార లేబర్ పార్టీ ఎంపీ నవేందుమిశ్రాకు ప్రత్యేక ధన్యవాదాలు' అని పవన్ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు.

# ఎస్సీవర్గీకరణ హీరోలు మందకృష్ణ, చంద్రబాబు

(మొదటి పేజి తరువాయి)

మాదిగ అని చెప్పగలిగే గుండె ధైర్యం కలిగిన వ్యక్తి మందకృష్ణ. ఆ కులానికి వన్నె తెచ్చిన ఆయనను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని చెప్పారు. ఎస్సీ వర్గీకరణపై చాలా చర్చలు జరిగాయి. గుర్తింపు లేని కులాలపైనా విస్తృతంగా చర్చలు జరిగాయి. సీఎం చంద్రబాబు ప్రత్యేక దృష్టి పెట్టి రాజీవ్ రంజన్ మిశ్రాతో ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేశారు. కమిషన్ ఇచ్చిన నివేదిక చాలా అద్భుతంగా ఉంది. ఇది అందరికీ మేలు చేస్తుందని ఆశిస్తున్నట్లు పవన్ అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ వర్గీకరణ చేసిన చంద్రబాబుకు పవన్ కల్యాణ్ ధన్యవాదాలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణతో అందరికీ మేలు జరుగుతుందని ఆశిస్తున్నట్లు– ఆయన తెలిపారు. మాదగ కులానికి వన్నె తెచ్చిన మందకృష్ణకు ఈ సందర్భంగా ఆయన అభినందనలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణపై చాలా చర్చలు జరిగాయని ఆయన పేర్కొన్నారు. అసమానతలపై ఇంకా పోరాటం చేయాల్సి ఉందన్నారు. సామాజిక న్యాయానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. వర్గీకరణపై ఇచ్చిన మాట సీఎం చంద్రబాబు నిలబెట్టుకున్నారని అన్నారు.

ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు మాట్లాడుతూ.. కమిషన్ నివేదిక ప్రకారం జిల్లాల వారీగా దామాషా ప్రకారం రిజర్వేషన్ విధానం అమలు చేయాలని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు చొరవతో దళితులు అగ్రపథాన నిలిచారని గుర్తు చేశారు. దళిత వాడల్లో సంపద సృష్టి జరిగిందని వివరించారు. 800 ఎకరాలు దళితుల భూములు ఇడుపులపాయ ఎస్టేట్‌లో జగన్‌రెడ్డి కుంటుంబం ఆక్రమించుకుందని ఆయన ఆరోపించారు. టీడీపీ మరో ఎమ్మెల్యే కొండ్రు మురళీ మోహన్ మాట్లాడుతూ.. జగన్ మోహన్ రెడ్డి హయాంలో ఎస్సీలకు సంబంధించిన అనేక పథకాలను నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. ఎస్సీ వర్గీకరణ కోసం టీడీపీ మొదటి నుంచీ కట్టు–బడి ఉందని ఆయన గుర్తు చేశారు. అంతకుముందు ఎస్సీ వర్గీకరణపై ఏక సభ్య కమిషన్ నివేదికను మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి ఉభయ సభల ముందు ప్రవేశపెట్టారు. దీనిపై స్వల్పకాలిక చర్చ జరిగింది. అందులోభాగంగా ఈ అంశంపై సీఎం చంద్రబాబు నాయుడితోపాటు– డిప్యూటీ– సీఎం పవన్ కల్యాణ్ తదితరులు సభలో మాట్లాడారు.

# ప్రజాప్రతినిధుల సాంస్కృతిక ప్రదర్శన

**విజయవాడ, ఆంధ్ర ప్రగతి మార్చి20:**
విజయవాడఏ కన్వెన్షన్‌లో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు గురువారం సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. సాంస్కృతిక కార్యక్రమాలను స్వయంగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ– సీఎం పవన్ కల్యాణ్, అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు, మంత్రులు నారా లోకేష్, పయ్యావుల కేశవ్, తదితరులు హాజరయ్యారు. క్రీడా, సాంస్కృతిక పోటీల విజేతలకు ముఖ్యమంత్రి చంద్రబాబు బహుమతులను అందజేసారు. దుర్యోధనుడు వేషధారణలో ఉపసభాపతి రఘురామ కృష్ణంరాజు ఆకట్టుకున్నారు. ఏమంటివి ఏమంటివి అంటూ ఎన్టీఆర్ డైలాగ్స్‌తో రఘురామకృష్ణంరాజు ఏకాపాత్రాభినయం చేశారు. రఘురామకృష్ణంరాజు డైలాగ్స్‌కు ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి సహా సభ్యులంతా చప్పట్లు



కొట్టారు. కేరింతలతో ప్రాంగణం మార్మోగింది. తమ తమ స్థానాల్లో నిలబడి రఘురామను మంత్రులు , ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అభినందించారు. దానవీరశూర కర్ణ సినిమాలోని ఎన్టీఆర్ డైలాగ్స్‌తో రఘురామ ఏకపాత్రాభినయం చేశారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్, ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఈశ్వరావులు హాస్య నటనతో ఆకట్టుకున్నారు.



ఇరువురు ఎమ్మెల్యేలు పాటలతో హాస్యం పండించారు. ఎమ్మెల్యేల నటనకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ తదితరులు కడుపుబ్బా నవ్వుకున్నారు. పల్నాటి బాలచంద్రుడి వేష ధారణలో మంత్రి కందుల దుర్గేష్ అదరగొట్టారు. వేషధారణ, అద్భుతమైన డైలాగ్‌లతో అందరినీ ఆకర్షించారు. దుర్గేష్ ప్రదర్శనకు సభ్యుల నుంచి ప్రశంసలు వెల్లువెత్తాయి.

# ఐపిఎస్ అభిషేక్ మహంతికి ఊరట

(మొదటి పేజి తరువాయి)

స్టే ఇచ్చేందుకు నిరాకరించిన క్యాట్.. డీవోపీటీ–, తెలంగాణ, ఏపీ ప్రభుత్వాలకు నోటీ–సులు జారీ చేస్తూ విచారణ వాయిదా వేసింది. డీఓపీటీ– ఉత్తర్వుల మేరకు ఈనెల 20వ తేదీలోపు ఏపీలో రిపోర్టు చేయాల్సి ఉండగా.. అభిషేక్ మహంతి హైకోర్టును ఆశ్రయించారు. డీఓపీటీ ఉత్తర్వులపై క్యాట్ స్టే ఇవ్వకపోవడాన్ని సవాల్ చేస్తూ పిటిషన్ దాఖలు చేశారు. తెలుగు రాష్ట్రాల విభజన సందర్భంగా ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను కేటాయించారని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. తెలంగాణకు చెందిన అభిషేక్ మహంతిని నిబంధనలకు విరుద్ధంగా ఏపీకి కేటాయించారని ఆయన వాదించారు. గతంలో ఈ కేటాయింపులపై డీఓపీటీకి హైకోర్టు ధర్మాసనం ఆదేశాలు జారీ చేసిందని, అఖిల భారత సర్వీసు అధికారుల విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకొని మళ్లీ కేటాయింపులు చేయాలని ఆదేశించినట్లు– తెలిపారు. హైకోర్టు ఆదేశాల మేరకు అభిషేక్ మహంతి తన స్థానికతతో పాటు–... సర్వీసు వివరాలన్నీ డీఓపీటీ–కి సమర్పించారని, వీటిని పరిగణనలోకి తీసుకోకుండా మళ్లీ ఏపీకి కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారన్నారు. పిటీ–షనర్ వాదనలు విన్న హైకోర్టు డీఓపీటీ–తో పాటు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలకు నోటీ–సులు జారీ చేస్తూ విచారణను వాయిదా వేసింది.

# ఐ అండ్ పీఆర్ మాజీ కమిషనర్ విజయకుమార్ రెడ్డికి ఏసీబీ నోటీసులు

**అమరావతి, ఆంధ్ర ప్రగతి మార్చి20:**
ఐ అండ్ పీఆర్ మాజీ కమిషనర్ తుమ్మా విజయ్‌కుమార్ రెడ్డికి ఏసీబీ నోటీసులు జారీ చేసింది. గత ప్రభుత్వ హయాంలో ఆయన జగన్ మీడియా, వైసీపీ అనుకూల మీడియా సంస్థలకు నిబంధనలకు విరుద్ధంగా వందల కోట్ల రూపాయల ప్రకటనలు ఇచ్చి ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేశారనే ఆరోపణలు ఉన్నాయి.ఈ వ్యవహారంపై కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విచారణకు ఆదేశించింది. విజిలెన్స్ నివేదిక ఆధారంగా ఏసీబీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టింది. ఈ క్రమంలో విచారణ నిమిత్తం ఏసీబీ నోటీసులు జారీ చేసింది.వచ్చే వారం గుంటూరులోని ఏసీబీ కార్యాలయానికి విచారణకు హాజరుకావాలని నోటీసులో పేర్కొంది. నోటీసులను ఈ–మెయిల్ ద్వారా పంపడంతో పాటు హైదరాబాద్‌లోని ఆయన నివాసానికి కూడా ఏసీబీ అధికారులు పంపించారు. ప్రస్తుతం ఆయన కోల్‌కతాలో పని చేస్తున్నారు.


# బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ పై పోలీసులు సీరియస్

(మొదటి పేజి తరువాయి)

తాజాగా మియాపూర్ పోలీసులు మరో 25 మంది సెలబ్రిటీలపై కేసు నమోదు చేశారు. ప్రదీప్ శర్మ అనే వ్యక్తి ఫిర్యాదు మేరకు టాలీవుడ్ హీరోలు దగ్గుబాటి రానా, విజయ్ దేవరకొండలతో పాటు మొత్తం 25 మందిపై కేసు నమోదు చేశారు. ఇందులో నటీనటులు, యూట్యూబర్లు ఉన్నారు.కేసు నమోదైన ప్రముఖులలో ప్రకాశ్ రాజ్, మంచు లక్ష్మి, ప్రణీత, శ్రీముఖి, రీతూ చౌదరి, యాంకర్ శ్యామల, నీతూ అగర్వాల్, విష్ణుప్రియ, వర్షిణి, అనన్య నాగళ్ల, సిరి హనుమంతు, వసంతి కృష్ణన్, శోభాశెట్టి, అమృత చౌదరి, నయని పావని, నేహా పఠాన్, పద్మావతి, పండు, ఇమ్రాన్‌ఖాన్, హర్ష సాయి, బయ్యా సన్నీ యాదవ్, టేస్టీ తేజ, బండారు సుప్రీత తదితరులు ఉన్నారు. వీరిలో టేస్టీ తేజ మంగళవారం పంజాగుట్ట పోలీసుల ఎదుట విచారణకు హాజరయ్యారు. గురువారం యాంకర్ విష్ణుప్రియ పంజాగుట్ట పోలీస్ స్టేషన్ కు వెళ్లారు. యూట్యూబర్లు హర్ష సాయి, పరేషాన్ భాయ్స్ ఇమ్రాన్ అరెస్టు భయంతో దుబాయ్ కి పారిపోయారని ప్రచారం జరుగుతోంది.

# ఛత్తీస్‌ఘడ్‌లో మరోమారు కాల్పుల మోత

## పలువురు మావోలు మరణించినట్లు సమాచారం



**రాయపూర్, ఆంధ్ర ప్రగతి మార్చి20:** ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం మరోసారి కాల్పులతో దద్దరిల్లుతోంది. గురువారం బీజాపూర్–దంతెవాడ సరిహద్దులో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఘటనలో పలువురు మావోయిస్టులు మృతి చెందారని సమాచారం. బీజాపూర్ – దంతెవాడ జిల్లాల సరిహద్దులో ఉన్న దట్టమైన అడవుల్లో భద్రతా బలగాలు నక్సల్స్ వ్యతిరేక ఆపరేషన్‌ను ప్రారంభించాయి. ఇందులో భాగంగా జిల్లాల నుంచి సంయుక్త బలగాలు అడవుల్లో కూంబింగ్ ఆపరేషన్ చేపట్టాయి. ఈక్రమంలో ఇరువర్గాల మధ్య భారీ ఎదురుకాల్పులు జరుగుతున్నాయి. ఈ కాల్పుల్లో మావోయిస్టులకు భారీ నష్టం వాటిల్లినట్లు– పోలీసులు వర్గాలు తెలిపాయి. బీజాపూర్ జిల్లాలోని గంగలూరు ప్రాంతంలో పెద్దఎత్తున మావోయిస్టులు ఉన్నారని సమాచారం అందడంతో బలగాలను పంపినట్లు– ఎస్పీ జితేంద్రయాదవ్ వెల్లడించారు. ఇప్పటికీ కాల్పులు కొనసాగుతున్నాయని, భద్రతా సిబ్బంది వచ్చిన తర్వాతే పూర్తి వివరాలు వెల్లడిస్తామని చెప్పారు. మరోవైపు నారాయణపూర్ జిల్లాలో ఐఈడీ పేలడంతో సిబ్బందిలో ఒకరు గాయపడ్డారు.

# జాబ్ క్యాలెండర్‌తో పాటు..కారుణ్య నియామకాలు

(మొదటి పేజి తరువాయి)

ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ...కారుణ్య నియామకాలు క్రమం తప్పకుండా చేపట్టాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. కారుణ్య నియామకాలు మీ హక్కు. గత ప్రభుత్వం కారుణ్య నియామకాలు చేపట్టకపోవడం వల్ల మీరు పదేళ్లు నష్టపోయారు. జాబ్ క్యాలెండర్‌తో పాటుగా కారుణ్య నియామకాలు కూడా ఇవ్వాల్సిందే. తెలంగాణ ఉద్యమంలో నిరుద్యోగుల పాత్ర మరువలేనిది. స్వరాష్ట్రం వచ్చినా నిరుద్యోగుల కల నెరవేరలేదు. పేదలు, బడుగుబలహీన వర్గాలవారే పోటీ పరీక్షలకు సిద్ధమవుతారు. నిరుద్యోగుల బాధలను ప్రజా ప్రభుత్వం గుర్తించింది. అందుకే ఏడాదిలోనే 59వేల ఉద్యోగాలు ఇచ్చాం అని వివరించారు. నిరుద్యోగులను నిర్లక్ష్యం చేయడం వల్లే భారాస ఓడిపోయింది. మాకు ఉద్యోగాలు ఇవ్వని మీకు ఉద్యోగాలు ఎందుకని నిరుద్యోగులు భారాసను ఓడించారు. కారుణ్య నియామకాలపై మాట్లాడే హక్కు భారాసకు లేదన్నారు. నిరుద్యోగుల బాధలు నాకు తెలుసు. ఉద్యోగ ఖాళీలను పెండింగ్ పెట్టొద్దని ఆదేశాలిచ్చా. పరీక్షలు నిర్వహించి నెలల వ్యవధిలోనే ఫలితాలు ఇచ్చాం. 30, 40 రోజుల్లో గ్రూప్–1, గ్రూప్–2, గ్రూప్–3 ఉద్యోగాల నియామకాలు పూర్తి చేస్తాం. ఉద్యోగాలు ఇచ్చినా ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇదే సందర్భంలో విపక్షాల విమర్శలపై ధీటుగా స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై, సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర వ్యతిరేకత వచ్చిందని, సీఎంపై ప్రజలు కోపంతో ఉన్నారని ప్రతిపక్షాలు చేస్తోన్న విమర్శలకు సీఎం రేవంత్ రెడ్డి గట్టి కౌంటర్ ఇచ్చారు. నా మీద వ్యతిరేకత, కోపం ఉందని కొందరు అంటున్నారు.. రైతు రుణ మాఫీ చేసినందుకు నాపై కోపంగా ఉన్నారా..? మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించినందుకు కోపంగా ఉన్నారా..? మహిళలను కోటీశ్వరులను చేసేందుకు ప్రయత్నం చేస్తున్నందుకు కోపంగా ఉన్నారా..? 59 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చినందుకు నాపై కోపంగా ఉన్నారా..? దేనికి ప్రజలు నాపై కోపంగా ఉంటారంటూ ప్రతిపక్షాలపై మండిపడ్డారు. అలాగే.. రేవంత్ రెడ్డికి పాలన మీద పట్టు రాలేదంటూ వస్తోన్న విమర్శలపైన ఆయన స్పందించారు. రేవంత్ రెడ్డికి పాలనపై పట్టు రాలేదని కొందరు అంటున్నారు. రాజయ్యను కారణం లేకుండా మంత్రి పదవి నుంచి తొలగిస్తే పట్టు వచ్చినట్టా..? సచివాలయానికి రోజు వెళ్లకపోతే పట్టు– వచ్చినట్టా అని ప్రశ్నించారు. ఏమి తెలియకుండానే ఈ స్థాయికి వచ్చానంటారా..? నల్లమల్ల నుంచి వచ్చా.. మానవ మృగాలు ఎలా ఉంటాయో నాకు తెలియదా అని హాట్ కామెంట్స్ చేశారు. కాకపోతే సీఎం అనేటోడికి విజ్ఞత ఉండాలని.. అందుకే నేను విజ్ఞతతో ప్రవర్తిస్తున్నానని అన్నారు. అందుకే ఇవాళ సామాన్యుడు కూడా సెక్రటేరియట్‌కు వస్తున్నారన్నారు. నేను ఆదేశాలు ఇస్తే కేటీఆర్ ఈపులు పగొలగొట్టరా..? కోదండరామ్ ఇంటి తలుపులు పగలగొట్టినోళ్లు కేటీఆర్ ఇంటి తలుపులు పగలకొట్టడం ఎంతసేపు.. వాళ్లలాగే మేం అణిచివేయాలనుకుంటే ఎంతసేపు అని హాట్ కామెంట్స్ చేశారు. ఇకపోతే టిటిడి వ్యవహారంపైనా ఘాటు వ్యాఖ్యలు చేశారు. వారికి టిటిడి ఉంటే మనకు వైటిడి, భద్రాద్రి ఉందన్నారు. వాళ్లను బతిలాడి దర్శనం కోసం పాకులాడాలా అని అన్నారు. మకు ఇక్కడ శివాలయాలు తక్కువా అని అన్నారు. మిస్ ఇండియా పోటీలు నిర్వహిస్తే కెటిఆర్‌కు వచ్చిన నొప్పేందని అన్నారు. ఫార్ములా కేసులోకోట్లు కొల్లగొట్టిన నీకు నాపై మాట్లాడే అర్హత లేదన్నారు. మిస్ ఇండియా పోటీలతో 3వేల ఛానల్స్ వస్తున్నాయని, ఫుడ్ ఇండస్ట్రీకి పెద్ద పండగని అన్నారు. కెసిఆర్ మందు డోర్ డెలివరీ చేస్తే..నేను ఇసుక డెలివరీ చేస్తున్నా..జానారెడ్డి లాంటి వారిని అవమానించారు. సిఎం అయినంత మాత్రాన టెంపర్ మారదని రేవంత్ స్పష్టం చేశారు.

# ఎస్సీ వర్గీకరణ అమలుకు ముందడుగు

(మొదటి పేజి తరువాయి)

చరిత్రలో కొన్ని కులాలు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా వెనుకబడి ఉండటానికి గల కారణాలను విశ్లేషించిన అనంతరం, స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లు దాటినా అసమానతలు ఇంకా కొనసాగుతున్నాయన్న విషయం స్పష్టమవుతోందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు ఏవైనా కులాలు వెనుకబడిన వర్గాలుగా అనిపిస్తే వర్గీకరణ చేయొచ్చని సుప్రీంకోర్టు గతంలో తీర్పునిచ్చిందని చంద్రబాబు ఈ సందర్భంగా గుర్తు చేశారు.

ఎన్నికల సమయంలో ఎన్డీఏ కూటమి వర్గీకరణకు కట్టుబడి ఉంటుందని ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నామని ఆయన స్పష్టం చేశారు. బుడగ జంగాల సమస్యను పరిష్కరించడానికి ఒక తీర్మానం చేసి కేంద్రానికి పంపి, కేంద్రం ఆమోదం తెలిపిన తర్వాత వారిని ఎస్సీ జాబితాలో చేర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు.

జిల్లా వారీగా కేటగరైజేషన్ తీసుకురావడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, 2026లో జరగబోయే జనాభా లెక్కల సేకరణ తర్వాత ఈ ప్రక్రియను పూర్తి చేస్తామని పేర్కొన్నారు. అన్ని పార్టీలు సామాజిక న్యాయానికి కట్టుబడి ఉన్నాయని పేర్కొన్నారు. మంద కృష్ణ మాదిగ ఉద్యమం సమయంలో మాదిగల సమస్యలను గుర్తించి, జస్టిస్ రామచంద్ర రావు కమిషన్ వేసి, వారి సిఫార్సుల మేరకు నాలుగు కేటగిరీలుగా వర్గీకరించామని చంద్రబాబు నాయుడు తెలిపారు. దీనికి సంబంధించిన ఆర్డినెన్స్ జారీ చేసి, చట్టం కూడా తీసుకువచ్చామని గుర్తు చేశారు.

జస్టిస్ ఉషా మెహ్రా కమిషన్ కూడా వర్గీకరణ అవసరమని సమర్థించిందని, ఇటీవల జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల ధర్మాసనం కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేసిందని తెలిపారు. ఆర్.ఆర్. మిశ్రా కమిషన్ సిఫార్సుల మేరకు ఎస్సీలను గ్రూప్–1, గ్రూప్–2, గ్రూప్–3గా వర్గీకరించామని, జనాభా, వెనుకబాటుతనం ఆధారంగా రిజర్వేషన్లు కల్పిస్తామని చంద్రబాబు వెల్లడించారు.ఈ సందర్భంగా కుల వివక్షత నిర్మూలనకు తెలుగుదేశం ప్రభుత్వం చేసిన కృషిని ఆయన వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎస్సీలు ఎదుర్కొంటున్న వివక్షను రూపుమాపడానికి అనేక జీవోలు జారీ చేశామని, ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేసి, బాధితులకు న్యాయం జరిగేలా చూశామని తెలిపారు.ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఎస్సీల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని, సామాజిక న్యాయం కోసం ఎన్టీ రామారావు చేసిన కృషిని స్మరించుకున్నారు. బాలయోగిని లోక్‌సభ స్పీకర్‌గా, ప్రతిభా భారతిని అసెంబ్లీ స్పీకర్‌గా చేసిన ఘనత తెలుగుదేశం పార్టీదని ఆయన అన్నారు. కాకి మాధవరావును చీఫ్ సెక్రటరీగా నియమించామని గుర్తు చేశారు.రాష్ట్రపతిగా కె.ఆర్. నారాయణన్, అబ్దుల్ కలాంలను ఎన్నుకోవడంలో తెలుగుదేశం పార్టీ కీలక పాత్ర పోషించిందని చంద్రబాబు అన్నారు. ఎన్డీఏ కూటమి సామాజిక న్యాయానికి కట్టుబడి ఉందని, భవిష్యత్తులోనూ ఈ దిశగా కృషి చేస్తామని స్పష్టం చేశారు.తూర్పు కాపులకు కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడం లేదన్న సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. జనసేన, బీజేపీలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. నూతన సంవత్సరంలో పి–ఫోర్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని, దీని ద్వారా సమాజంలో పేదరికాన్ని నిర్మూలించడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

చివరగా, ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల జాబితాలో బుడగ జంగం కమ్యూనిటీని చేర్చాలని కోరుతూ ప్రభుత్వం ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టింది, దీనిని సభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

# పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు

## టెలీఅవీవ్‌పై ఇజ్రాయిల్ వైమానిక దాడులు -తాజాగా 70 మంది మృతి చెందినట్లు అంచనా

**గాజా, ఆంధ్ర ప్రగతి మార్చి20:**
ఇజ్రాయెల్, హమాస్ ల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో పశ్చిమాసియా మళ్లీ రణరంగంగా మారింది. ఇటీవల ఇజ్రాయెల్ జరిపిన భీకర దాడుల్లో 400 మందికి పైగా ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. తాజాగా టెల్‌అవీవ్ దళాలు మరోసారి వైమానిక దాడులతో విరుచుకుపడ్డాయి. ఈ దాడుల్లో అనేకమంది మృతి చెందినట్లు తెలుస్తోంది. గురువారం ఉదయం గాజాపై ఐడీఎఫ్ వైమానిక దాడులు చేసింది. ఈ దాడుల్లో దాదాపు 70 మంది మృతి చెందినట్లు- స్థానిక అధికారులు తెలిపారు. ఇందులో ఓ మహిళతో సహా అనేక మంది చిన్నారులు ఉన్నట్లు- వెల్లడించారు. ఇక, ఇజ్రాయెల్ రక్షణమంత్రి కాట్జ్ గాజాకు తీవ్ర హెచ్చరికలు చేశారు. బందీలందరినీ తిరిగివ్వడానికి ఇదే చివరి అవకాశమని లేకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటు-ందని పేర్కొన్నారు. మరోవైపు..



నెట్జారిమ్ నడవాలో కొంత భూభాగాన్ని టెల్‌అవీవ్ స్వాధీనం చేసుకుంది. ఇక్కడినుంచి పాలస్తీనావాసుల కదలికలను నియంత్రించే వెసులుబాటు- దానికి దక్కింది. మంగళవారం గాజాపై ఇజ్రాయెల్ భీకర దాడులు చేసింది. ఈ దాడుల్లో 400 మందికి పైగా మృతిచెందగా.. అనేకమంది గాయపడ్డారు. మృతుల్లో చిన్నారులు, మహిళలే ఎక్కువమంది ఉన్నారు. ఇజ్రాయెల్- హమాస్‌ల మధ్య తొలిదశ కాల్పుల విరమణ ఒప్పందం ముగిసిన సంగతి తెలిసిందే. ఈ ఒప్పందంలో మార్పులు చేయడానికి హమాస్ తిరస్కరించడంతోనే దాడులకు ఆదేశించానని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు తెలిపారు. బందీలను విడుదల చేయడానికి హమాస్ పదేపదే నిరాకరిస్తోందని, యుద్ధ లక్ష్యాలను సాధించడానికి గాజాలోని హమాస్ స్థావరాలే లక్ష్యంగా ఐడీఎఫ్ దాడులు చేస్తోందని ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు. ఇజ్రాయెల్ ఇప్పటినుంచి హమాస్‌కు వ్యతిరేకంగా చర్యలు తీసుకుంటు-ందని తెలిపారు. ఈ దాడులను హమాస్ తీవ్రంగా ఖండించింది. టెల్‌అవీవ్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి బందీల ప్రాణాలను ప్రమాదంలో పడేసిందని పేర్కొంది. ఇందుకు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోందని మిలిటెంట్ సంస్థ హెచ్చరించింది.

# విశాఖ, తిరుపతిలో సినీ పరిశ్రమ అభివృద్ధి

**పరిశ్రమ అభివృద్ధికి త్వరలో కొత్త పాలసీ**
**సినీ ప్రముఖులతో చర్చించి కార్యాచరణ రూపొందిస్తాం**
**సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేశ్ వెల్లడి**



**అమరావతి ఆంధ్ర ప్రగతి మార్చి20:**
విశాఖపట్నం, తిరుపతిలో సినీ పరిశ్రమను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేశ్ తెలిపారు. సినీ పరిశ్రమ అభివృద్ధికి త్వరలో కొత్త పాలసీ తీసుకురాబోతున్నట్టు చెప్పారు. సినీ ప్రముఖులతో చర్చించి కార్యాచరణ రూపొందిస్తామని అన్నారు. విశాఖపట్నంలో సినీపరిశ్రమ అభివృద్ధి, గిరిజన ప్రాంతాల్లో పర్యాటకాభివృద్ధిపై మండలిలో ప్రశ్నోత్తరాల సందర్భంగా సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. విశాఖలో చలన చిత్ర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్న మంత్రి... కూటమి ప్రభుత్వం రాగానే సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సినీ పరిశ్రమకు చెందిన పెద్దలతో చర్చించారని, హైదరాబాద్ తరహాలో స్టూడియోలను రాష్ట్రంలో ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరినట్లు- తెలిపారు. ఏపీ వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో అద్భుతమైన లొకేషన్లు ఉన్నాయని, స్టూడియోలు నిర్మిస్తే ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని నిర్మాతలను చెప్పినట్లు మంత్రి తెలిపారు. ప్రభుత్వం ద్వారా లేక పీపీపీ మోడ్‌లో స్టూడియోల నిర్మాణానికి సహకారం అందిస్తామన్నారు. విశాఖలో రామానాయుడు స్టూడియోకు గతంలో 34 ఎకరాలు కేటాయించగా.. గత ప్రభుత్వం ఇందులో 15 ఎకరాలు లేఅవుట్లు- వేసి ఇతర అవసరాలకు మళ్లించిందన్నారు. రాబోయే రోజుల్లో 34 ఎకరాలను సినీ పరిశ్రమకు వినియోగించేలా చర్యలు తీసుకుంటామన్నారు. గిరిజన ప్రాంతాలకు సంబంధించి 1/70 చట్టాన్ని సవరించే ఉద్దేశం రాష్ట్ర ప్రభుత్వానికి లేదని, గిరిజనుల భాగస్వామ్యంతో పర్యాటకం అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని మరో ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

# సభకు రాకుండా..సంతకాలు చేయడం సబబేనా

**దొంగల్లాగా రావాల్సిన అవసరమేముంది**
**దొంగతనంగా సంతకాలు చేసి వెళితే ఎలా**
**ప్రజలు ఎన్నుకుంది ఇందుకేనా?**
**వైకాపా సభ్యుల తీరుపై స్పీకర్ అసహనం**



**అమరావతి ఆంధ్ర ప్రగతి మార్చి20:**
వైకాపాకు చెందిన ఎమ్మెల్యేలు శాసనసభకు రాకుండా సంతకాలు చేస్తుండటంపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. వైకాపా ఎమ్మెల్యేలు సభకు హాజరవడం మీరెవరైనా చూశారా? అంటూ సభ్యులను స్పీకర్ ప్రశ్నించారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన సభ్యులు సభకు సగౌరవంగా హాజరుకావాల్సి ఉందన్నారు. వైకాపా సభ్యులు ఎవరికీ కనపడకుండా దొంగచాటుగా వచ్చి రిజిస్టర్‌లో సంతకాలు చేయాల్సిన పనేముందని అసహనం వ్యక్తం చేశారు. అలా వచ్చి వెళ్లడం వారి గౌరవాన్ని పెంచదన్నారు. ఎన్నికైన వారు సభకు రావాలి. ప్రజల సమస్యలపై చర్చించాలి. ప్రజలు ఎన్నుకుందే అందుకు అని గుర్తించాలని స్పీకర్ అన్నారు. ఈ మేరకు అసెంబ్లీలో సభ్యుల హాజరుపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు కీలక ప్రకటన చేశారు. ఈ సమావేశంలో 25 ప్రశ్నలకు సమాధానాలు రాలేదని అన్నారు. ప్రతిపక్ష సభ్యులు ప్రశ్నలు వేయడం వల్ల మరో ఇద్దరు మెంబర్లు అడగడానికి ఇబ్బంది వస్తోందన్నారు. ఇది సమంజసం కాదని.. ప్రశ్నలు అడగడానికి వారు సభలో ఉండడం లేదని.. ఇది చాలా దురదృష్టకరమని అన్నారు. సభ్యులు సభకు రావాలని, ప్రజా ప్రతినిధులుగా ఎన్నికయిన సభ్యులు సగౌరవంగా సభకు రావాలని సూచించారు. ఈ క్రమంలో వైఎస్సార్‌సీపీ సభ్యుల తీరుపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ పార్టీ సభ్యులు దొంగల్లా సభకు వస్తున్నారని, సంతకాలు పెట్టి వెళుతున్నారని మండిపడ్డారు. ఇది మంచి పద్ధతి కాదని అన్నారు. రిజిస్టర్‌లో సంతకాలు చేసిన వారు సభలో తనకు కనిపించలేదని అయ్యన్న పాత్రుడు అన్నారు. ప్రజా ప్రతినిధులుగా ప్రజలు మిమ్మల్ని ఎన్నుకున్నారని, మొఖం చాటేయడం ఎందుకని సభాపతి అయ్యన్న వైఎస్సార్‌సీపీ సభ్యులను ఉద్దేశించి ప్రశ్నించారు. దొంగల్లా వచ్చి సంతకాలు చేసి వెళ్లడం ఏంటన్నారు. హాజరు పట్టికలో సంతకాలు చేసి సభకు రాకపోవడం వారి గౌరవాన్ని పెంచదన్నారు. వై బాల నాగిరెడ్డి, తాటిపర్తి చంద్రశేఖర్, రేగం మత్స్యలింగం, విరూపాక్షి, దాసరి సుధ, అమరనాధ రెడ్డి, విశ్వేశరరాజులు తదితరులు ఇలా సంతకాలు చేసి వెళ్లిపోతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గవర్నర్ ప్రసంగం తరువాత వేర్వేరు రోజుల్లో వారు సంతకాలు చేసి వెళ్లినట్టు- తెలుస్తోందన్నారు. మీకు ఓట్లేసిన ప్రజలకు ఇలా చేసి తలవంపులు తేవద్దని కోరుతున్నామని అయ్యన్న పాత్రుడు అన్నారు. దొంగల్లా వచ్చి సంతకాలు పెట్టాల్సిన అవసరం వైఎస్సార్‌సీపీ సభ్యులకు లేదని, వారు గౌరవంగా సభకు వచ్చి మాట్లాడవచ్చు కదా అని స్పీకర్ అయ్యన్న అన్నారు. ప్రశ్నలు అడిగి కొంతమంది సభ్యులు సభలో లేకుండా వెళ్లిపోతున్నారని, దీని వలన అసలు ప్రశ్నలు అడగాల్సిన సభ్యులు అవకాశం కోల్పోతున్నారని ఆయన అన్నారు. ఇటువంటి సంప్రదాయం మంచిది కాదన్నారు. అటెండెన్స్ రిజిస్టర్‌లో సంతకాలు చేసిన 7 గురి ఎమ్మెల్యేల పేర్లను సభాపతి అయ్యన్న పాత్రుడు సభలో చదివి వినిపించారు. వైకాపా సభ్యులు బాలనాగిరెడ్డి, తాటిపర్తి చంద్రశేఖర్, మత్స్యలింగం, విరూపాక్ష, విశ్వేశ్వరరాజు, ఆకేపాటి అమర్నాథ్‌రెడ్డి, దాసరి సుధ తదితరులు సంతకాలు చేసినట్లు తేలిందని స్పీకర్ చెప్పారు. గవర్నర్ ప్రసంగం తర్వాత వీరెవరూ సభకు హాజరు కాలేదన్నారు. వేర్వేరు తేదీల్లో వీరు రిజిస్టర్‌లో సంతకాలు చేసినట్టు తన దృష్టికి వచ్చిందని తెలిపారు. హాజరుపట్టిలో వారి సంతకాలు ఉన్నా వాళ్లు సభకు వచ్చినట్టు స్పీకర్‌గా తాను గుర్తించలేదన్నారు. ఓటేసి గెలిపించిన ప్రజలకు తలవంపులు తేవొద్దంటూ అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యానించారు.

# ఏప్రిల్ 4 నుంచి అమరావతి చిత్ర కళా వీధి'

## పోస్టర్ ఆవిష్కరించిన డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్

**అమరావతి, ఆంధ్ర ప్రగతి మార్చి20:**
రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్‌లో నిర్వహించనున్న 'అమరావతి చిత్ర కళా వీధి' కార్యక్రమం పోస్టర్‌ను డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్, రాష్ట్ర సాంస్కృతిక కమిషన్ ఛైర్‌పర్సన్ తేజస్వితో కలిసి ఆవిష్కరించారు. ఏప్రిల్ 4 నుంచి తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో జరగనున్న 'అమరావతి చిత్ర కళా వీధి' కార్యక్రమం ద్వారా దేశ వ్యాప్తంగా ఉన్న కళాకారులను ఒకే వేదికపైకి తీసుకొచ్చి, వారి కళా ఖండాలను ప్రదర్శించి విక్రయించడానికి, కళాభిమానులతో ప్రత్యక్ష సంభాషణకు అవకాశం కల్పిస్తుందని పవన్ కల్యాణ్ అన్నారు. ఈ ప్రత్యేకమైన కళా ఉత్సవం ఆంధ్రప్రదేశ్‌లోని కళాకారులందరికీ ఒక ఆశాకిరణంలా నిలుస్తుందని చెప్పారు. ప్రతిభావంతులైన కళాకారులు వారి కళను ప్రదర్శించడానికి, గుర్తింపు పొందడానికి ఒక వేదికను అందించడంలో తన పూర్తి మద్దతు ఉంటు-ందని హామీ ఇచ్చారు. సంవత్సరాలుగా విస్మరించబడిన కళాకారులను ప్రోత్సహించడానికి మంత్రి కందుల దుర్గేష్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక కమిషన్ కట్టు-బడి ఉందని తేజస్వి తెలిపారు.




# నేటి నుంచి తెలంగాణలో టెన్త్ పరీక్షలు

## ఉదయం 9.30 నుంచి ప్రారంభం

**హైదరాబాద్ ఆంధ్ర ప్రగతి మార్చి20:**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పబ్లిక్ పరీక్షలు శుక్రవారం మార్చి 21నుంచి ప్రారంభంకానున్నాయి. మార్చి 21న ప్రారంభమై ఏప్రిల్ 4 వరకు ఈ పరీక్షలు జరుగుతాయి. ఇప్పటికే అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇంటర్మీడియట్ పరీక్షల మాదిరి పదో తరగతి పరీక్షలకు కూడా ఐదు నిమిషాలు గ్రేస్-టైం ఇస్తున్నట్లు- విద్యాశాఖ ప్రకటించింది. అంటే ఉదయం 9:30 గంటలకు పరీక్ష ప్రారంభంకానుండగా.. 9:35 వరకు ఆలస్యంగా వచ్చే విద్యార్థులను అనుమతిస్తామని, ఆ తర్వాత వచ్చే విద్యార్థులను మాత్రం ఎట్టి పరిస్థితుల్లో అనుమతించబోమని ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ కృష్ణారావు తెలిపారు. ఇప్పటికే హాల్‌టికెట్లు విడుదల చేశామని, విద్యార్థులు వెబ్‌సైట్ నుంచి నేరుగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 2,650 సెంటర్లను ఏర్పాటు- చేశారు. మొత్తం 5, 09,403 మంది విద్యార్థులు ఈ ఏడాది పదో తరగతి పరీక్షలు రాయబోతున్నట్టు- తెలిపారు. కాంపోజిట్ పేపర్లకు పరీక్షరాసేవారికి మాత్రం ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:50 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ ఏడాది తొలిసారిగా పదో తరగతి విద్యార్థులకు 24 పేజీల బుక్‌లెట్‌ను ఇస్తున్నారు. విద్యార్థులు ఆ బుక్‌లెట్‌లోని పేజీల్లోనే ఆన్సర్లు రాయాల్సి ఉంటుంది. అడిషనల్ కావాలంటే కూడా ఇస్తారు. పేపర్ల లీకేజీని అరికట్టేందుకు ప్రశ్నపత్రాలపై మొదటి సారిగా క్యూఆర్ కోడ్‌ను ముద్రిస్తున్నారు. అలాగే తొలిసారిగా ఒక్కో పేపర్‌పై ఒక యూనిక్ నంబర్‌ను సైతం ముద్రిస్తున్నారు. ఈ యూనిక్ నంబర్ ప్రశ్నపత్రంలోని అన్ని పేజీలపై ఉంటుంది. ఇక సైన్స్‌లో భౌతికశాస్త్రం, జీవశాస్త్రం పేపర్లకు పరీక్షలను వేర్వేరుగా రెండు రోజుల్లో నిర్వహిస్తారు. ఈ రెండు పరీక్షలను ఉదయం 9:30 నుంచి 11 గంటల వరకే పరీక్ష జరుగుతుంది. గణితం పరీక్ష రోజున గ్రాఫ్ పేపర్ విడిగా ఇస్తారు.సీఎస్‌డీవో గదుల్లో సీసీ కెమెరాల నిఘాలోనే ప్రశ్నపత్రాల బండిట్స్ తెరుస్తారు. పరీక్షలకు సంబంధించి ఏమైనా సమస్యలు, సందేహాలుంటే 040-23230942 అనే ఫోన్ నంబరుకు ఫోన్ చేసి చెప్పాలని, అందుకు ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ కూడా ఏర్పాటు చేశామని అన్నారు.

# బ్యాంకులకు వరుసగా నాలుగురోజులు సెలవులు

## యధావిధిగా ఆన్‌లైన్ సేవలు

**న్యూఢిల్లీ, ఆంధ్ర ప్రగతి మార్చి20:**
బ్యాంకులు వరుసగా నాలుగు రోజుల పాటు మూతపడనున్నాయి. వారాంతంతో పాటు బ్యాంకుల సమ్మె ఇందుకు కారణం. వచ్చే వారం దేశవ్యాప్తంగా బ్యాంకులు సమ్మెబాట పట్టనున్నాయి. తమ డిమాండ్ల పరిష్కారం కోసం యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ సమ్మెకు పిలుపునిచ్చింది. మార్చి 23వ తేదీన అర్ధరాత్రి నుంచి మార్చి 25 వరకు సమ్మె కొనసాగనుంది. దీంతో ఆ రెండు రోజుల పాటు బ్యాంకు సేవలు నిలిచిపోనున్నాయి. డిమాండ్ల పరిష్కారం కోసం ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ తో జరిగిన చర్చలు విఫలమవడంతో యూఎఫ్‌బీయూ సమ్మెకు పిలుపునిచ్చింది . రెండు రోజుల పాటు బ్యాంకుల సమ్మెతో భారత ఆర్థిక రంగం స్తంభించిపోనుంది ఈ సమ్మెలో ప్రభుత్వ, ప్రైవేట్‌రంగ బ్యాంకులతో పాటు- ప్రాంతీయ, గ్రామీణ బ్యాంకు సిబ్బంది కూడా పాల్గొననున్నారు. అయితే వచ్చే వారంలో బ్యాంకుల సమ్మె అయినప్పటికీ ముందు నుంచే అంటే మార్చి 22 నుంచే బ్యాంకు సేవలు నిలిచిపోనున్నాయి. మార్చి 22న నాల్గవ శనివారం, తరువాత ఆదివారం బ్యాంకులకు సెలవులు. ఆపై మార్చి 24, 25 సోమ, మంగళవారం బ్యాంకుల సమ్మె నేపథ్యంలో దాదాపు నాలుగు రోజుల పాటు- బ్యాంకు సేవలకు అంతరాయం కలుగనుంది. బ్యాంకు సేవలు నిలిచిపోనున్నప్పటికీ ఆన్‌లైన్ సేవలు మాత్రం అందుబాటు-లో ఉండనున్నాయి. అలాగే ఏటీఎం సేవలు కూడా అందుబాటులో ఉంటాయని బ్యాంకు అధికారులు చెబుతున్నారు. రెండు రోజుల పాటు సెలవులు, రెండు రోజుల పాటు- సమ్మె కారణంగా నగదు లావాదేవీలు, చెల్లింపులు, అడ్వాన్సులు వంటి బ్యాంకింగ్ సేవలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. తాత్కాలిక ఉద్యోగులందరినీ క్రమబద్ధీకరించడం, అన్ని బ్యాంకులకు ఐదు రోజుల పని దినాలను అమలు చేయడం, పనితీరు సమీక్షలను ఉపసంహరించుకోవడం, దాడుల నుంచి బ్యాంకు అధికారులు, సిబ్బందికి భద్రత కల్పించడం. గ్రాచ్యుటీ చట్టాన్ని సవరించడం వంటి డిమాండ్లతో బ్యాంకులు సమ్మె బాట పడుతున్నాయి.




# త్వరలో పోలీస్ ఖాళీల భర్తీ: అనిత

**అమరావతి, ఆంధ్ర ప్రగతి మార్చి20:**త్వరలో 10,762 కానిస్టేబుల్ పోస్టుల భర్తీ చేస్తామని హోం మంత్రి అనిత అసెంబ్లీలో తెలిపారు. రాష్ట్రంలో 16,862 కానిస్టేబుల్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని.. త్వరలో 6,100 ఉద్యోగాల నియామకం పూర్తవుతుందన్నారు. మిగిలిన 10, 762 పోస్టుల భర్తీ కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని తెలిపారు. అనుమతి రాగానే రిక్రూట్‌మెంట్ పక్రియ మొదలవుతుందని పేర్కొన్నారు. పోలీసులు ప్రమాదవశాత్తు చనిపోతే రూ.10-15 లక్షలు కుటుంబానికి ఇచ్చేందుకు ఏర్పాట్లు- చేస్తున్నామన్నారు.

# వర్షాకాలానికి ముందే కాలువల్లో పూడికతీత

## అధికారులకు మున్సిపల్ శాఖ కార్యదర్శి ఆదేశాలు

**అమరావతి,మార్చి 20 (రిపబ్లిక్ న్యూస్)::** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి ఆదేశాలతో మున్సిపాలిటీల్లో స్వచ్ఛతపై ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్రంలోని మున్సిపల్ కమిషనర్లతో పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలం ప్రారంభానికి ముందే అన్ని డ్రెయిన్లలో సిల్ట్ తొలగించాలి అని సూచించారు. సిల్ట్ తొలగింపుపై ప్రతి వారం నివేదికలు పంపించాలి అని తెలిపారు. చెత్త డంపింగ్ సైట్లలో ఉన్న చెత్తను పూర్తిగా తొలగించి సీసీటీ-వీ కెమెరాల పర్యవేక్షణ ఏర్పాట్లు చేయాలి అని పేర్కొన్నారు. ఇక, సింగిల్ యూజ్ ఎ÷-లాస్టిక్ వాడకంపై కఠినంగా వ్యవహరించాలి అని పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ తెలిపారు. ప్రతి మున్సిపాలిటీ-లో ఖచ్చితంగా ఒక మోడల్ స్వర్ణాంధ్ర పార్క్ ఏర్పాటు- చేయాలి అని చెప్పారు. పచ్చదనం, పార్కుల అభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలి అని పేర్కొన్నారు. స్వచ్ఛ ఆంధ్రా ప్రచారాన్ని నిజమైన ప్రజల కార్యక్రమంగా రూపొందించాలి ఐఏఎస్ అధికారి సురేష్ వెల్లడించారు.

# వల్లభనేని వంశీ బెయిల్ పై తీర్పు నేటికి వాయిదా

**విజయవాడ, ఆంధ్ర ప్రగతి మార్చి20:** గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీ బెయిల్ పై తీర్పు శుక్రవారానికి వాయిదా పడింది. సత్య వర్ధన్ కిడ్నాప్ కేసులో బెయిల్ ఇవ్వాలని వంశీ పిటిషన్ దాఖలు చేయగా.. విచారణ జరిపిన న్యాయస్థానం తీర్పు రేపు తుది తీర్పు వెల్లడిస్తామని కోర్టు తెలిపింది.మరోవైపు, గన్నవరం టీ-డీపీ ఆఫీసుపై దాడి కేసులో వల్లభనేని వంశీని ప్రశ్నించేందుకు ఐదు రోజుల పాటు- తమ కస్టడీకి ఇవ్వాలని సీఐడీ అధికారులు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన విజయవాడ సీఐడీ న్యాయస్థానం మూడు రోజుల పాటు- పోలీస్ కస్టడీలో విచారణ చేసేందుకు పర్మిషన్ ఇచ్చింది. కాగా, ఈ కేసులో ఆ71గా ఉన్న వంశీ ఇప్పటికే రిమాండ్ లో ఉన్నారు.



## ఓర్వకల్లు పరిశ్రమల్లో స్థానిక యువతకు

# 75% ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలి.

**-ఓర్వకల్లు మండలంలో పరిశ్రమల పేరుతో జరుగుతున్న భూదోపిడి పై సీఐడీ విచారణ చేయాలి.**

**-ఓర్వకల్లు మండల అభివృద్ధికి నిధులు కేటాయించాలి.**

**-ఉర్దూ యూనివర్సిటీ కి 230 కోట్లు నిధులు మంజూరు చేసి పనులను పునఃప్రారంభించాలి.**

**-ఓర్వకల్లు ప్రజా సంఘాల నాయకులు డిమాండ్.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా మార్చి 20:
ఓర్వకల్లు మండల ప్రజా సంఘాల అఫీస్ నందు విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశానికి రైతు సంఘం మండల అధ్యక్షుడు సుధాకర్ అధ్యక్షత వహించారు, అనంతరం సిపిఐ మండల కార్యదర్శి రమేష్. రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయలసీమ రవీంద్రనాథ్.ప్రగతిశీల విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయ్యన్న లు మాట్లాడుతూ ఓర్వకల్లు కేంద్రంను పరిశ్రమల హబ్బు గా టిడిపి ప్రభుత్వం ప్రకటించడం హర్షించదగ్గ విషయం కానీ ఓర్వకల్లు మండల కేంద్రంలో పరిశ్రమలు ఎన్ని వస్తున్నా చెప్పుకోవడానికి శిలాపలకలు ఏర్పాటు చేసుకోవడానికి తప్ప ఓర్వకల్లు మండల ప్రజలకు ఒరిగిందేమీ లేదని అన్నారు. ఓర్వకల్లు మండల లో 2014 సంవత్సరంలో టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పరిశ్రమల కోసం ప్రభుత్వ భూములను తీసుకోవడం జరిగింది ప్రభుత్వ భూములు కోల్పోయిన ప్రతి రైతు కుటుంబానికి ఒక ప్రభుత్వ ఉద్యోగం అని చెప్పిన మాటను నిలబెట్టుకోవాలని వారు అన్నారు, అంతేకాకుండా 2011 పునరావాసం కింద పరిశ్రమలాలో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని అన్నారు. అదేవిధంగా ఓర్వకల్లు మండలంలో ఉన్న ఉర్దూ యూనివర్సిటీకి 230 కోట్లు నిధులు మంజూరు చేసి ఉర్దూ యూనివర్సిటీ పనులను వేగవంతం చేసి ఉర్దూ యూనివర్సిటీ పనులు తిరిగిపునః ప్రారంభించాలని వారు అన్నారు.అంతెకాకుండ ఓర్వకల్లు మండల పరిశ్రమల్లో స్థానిక యువతకు75% ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు రాము.నాయక్. హుస్సేన్.తదితరులు పాల్గొన్నారు.

# భిన్నత్వములో ఏకత్వాన్ని చాటిన ఇఫ్తార్ కార్యక్రమం.






ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 20:
నంద్యాల పట్టణంలోని వివిధ మతాలకు చెందిన ప్రముఖులతో( హిందూ, ముస్లిం, క్రిస్టియన్ సోదరులతో )బుధవారం సాయంకాలం అల్ మదద్ కంప్యూటర్ సెంటర్ ఆఫీసు నందు ఆకుమల్ల రహీమ్ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు కార్యక్రమం ఏర్పాటు చేయడం అయినది. కావున ఇఫ్తార్ విందు కార్యక్రమంలో నంద్యాల పట్టణంలో మతసామరస్యం పెంపొందే విధంగా, జాతీయ సమైక్యతను చాటి చెప్పే విధంగా భారత దేశంలోనే నంద్యాల ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని, భవిష్యత్తు తరాలకు జాతీయ సమైక్యతలో ఒక రోల్ మోడల్ గా నంద్యాలను చూపించాలని సదుద్దేశంతో ఈ ఇఫ్తార్ విందు కార్యక్రమం కులమతాలకు అతీతంగా ఏర్పాటు చేయడం జరిగింది . కావున మీరు మా ఇఫ్తార్ విందు కార్యక్రమం లో పాల్గొని మమ్మలను ఆశీర్వదించి ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి సహకరించిన పెద్దలందరికి పేరు పేరు న ధన్యవాదాలు తెల్పిన ఆకుమల్ల రహీమ్, ఈ కార్యక్రమంలో రాయలసీమ సాగునీటి సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొజ్జా దశతరామిరెడ్డి , మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు పడకండ్ల సుబ్రహ్మణ్యం, సయ్యద్ సలముల్లా, చిరు వ్యాపార సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ గుప్తా ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్య వేదిక సాంస్కృతి విభాగం జిల్లా కన్వీనర్ శివరామిరెడ్డి ఉర్దూ టీచర్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ అబ్దుల్ అజీజ్, ఎస్వీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మునిశేఖర్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్య, క్రిస్టియన్ సోదరులు క్రిస్టియన్ కార్పొరేషన్ స్టేట్ మాజీ డైరెక్టర్ కారు రవి, పాస్టర్ బెన్ హిల్ పొట్టికళ, పాస్టర్ సురేష్ పాస్టర్ ఇమ్మానియేల్ పాస్టర్ కాలేబు పాస్టర్ ఏసు పాదం పాస్టర్ ఇజ్రాయిల్ మరియు జాను జాగో జాతీయ కార్యదర్శి మహబూబ్ బాషా పిడిఎస్యు విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎండి రఫీ ఏక్తా ఆంటీ కరప్షన్ జిల్లా అధ్యక్షులు అల్తాఫ్ ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ డిస్టిక్ ప్రెసిడెంట్ మరియు ఫలా ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ అధ్యక్షులు ఫయాజ్, మరియు ముస్లిం మత పెద్దలు హాజరు కావడం జరిగింది. వివిధ మతాల ప్రముఖులు మాట్లాడుతూ భారత దేశం లౌకిక దేశం. అనేక మతాలవారు కులాల వారు కలిసి మెలిసి సోదర భావాముతో జీవిస్తున్న గొప్ప దేశం మన భారతదేశం ఒక్కటే. భారత రాజ్యాంగం లో వ్రాసుకున్నట్లు వారు నమ్మిన మతాన్ని, విశ్వాశాన్ని ఆచారిస్తూ ఇతర మతాలను గౌరవిస్తూ ముందుకు సాగినప్పుడే దేశం బాగుపడుతుంది దేశాభివృద్ధికి దోహద పడినవారు అవుతారు. లేనిపక్షంలో ఒకరి మతాన్ని ఒకరు విమర్శిస్తూ పోతే సమాజంలో మత విద్వేషాలు చెలరేగుతాయ్. దీనివలన సమాజాభివృద్ధికి ఆటంకం కలుగుతుంది కావున నంద్యాల పట్టణంలో హిందూ ముస్లిం క్రిస్టియన్ భాయ్ భాయ్ అంటూ భారత జాతీయ సమైక్యతను చాటే విధంగా మనమందరము కలిసి ముందుకు సాగుదాం అని నంద్యాలను ఆదర్శవంతమైన పట్టణంగా తీర్చి దిద్దుదామని ముక్తకంఠంతో ప్రముఖులందరూ కోరారు.

# నట భూషణ శోభన్ బాబు వర్ధంతి సందర్భముగా ఘన నివాళులు.





ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 20:
సినీ నటుడు నట భూషణ శోభన్ బాబు 17వ వర్ధంతి సందర్భంగా ఆయన అభిమానులు నంద్యాల లోని బొగ్గు లైన్ లోని వివేక నంద స్కూల్ నందు చిన్న పిల్లలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆకుమల్ల రహీం చేతులమీదుగా సుమారు 150మంది కి మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా శోభన్ బాబు అభిమాన సేవాసమితి సెక్రటరీ దాసరి చింతలయ్య మాట్లాడుతూ ఆయన సుమారు 250చిత్రాలు నటించి అనేక కుటుంబ కథ చిత్రాలు తీసి ఇద్దరు హీరోయిన్ చిత్రాలు తీసి ఆనాటి హీరోల ఆంధ్రుల అభిమాన నటుడు గా పేరు తెచ్చుకున్న నటుడు అని కొనియాడారు. ముఖ్య అతిథి ఆకుమల్ల రహీమ్ మాట్లాడుతూ నేటికీ ఆయన చనిపోయి 17 సంవత్సరాలు అయినా నేటికీ తెలంగాణ రాష్ట్రం లో మన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములోని అభిమానులు ఆయన కు జయంతి, వర్ధంతి కార్యక్రమాలు ఘనంగా చేస్తూ ఆయన చూపిన బాటలో నడుస్తు సమాజం లో పేరు ప్రక్యాతులు సాధిస్తూ ఉండారు అనిఅన్నారు.సినిమా ప్రభావం సమాజం పైన మరి ముఖ్యంగా యువకుల పైన ఎక్కువ ప్రభావితం చూపిస్తుంది, కావున సినీ దర్శకులు, నిర్మాతలు మరియు హీరోలు సమాజానికి మంచి సందేశం ఇచ్చే సినిమాలు తీసి మీరు కూడా సమాజ అభివృద్ధికి దోహదపడే విధముగా సినిమాలు తీయాలని కోరారు. చరిత్రలను వాక్రీకరిస్తూ సినిమాలు తీసి సమాజ ములో మత విద్వేషాలను రికేట్టించే సినిమాలను ప్రజలు తిరస్కరించాలని కోరారు.ఈ కార్య క్రమం లో టీచర్స్ హెడ్ మాస్టర్ పిల్లలు శోభన్ బాబు సేవ సమితి అధ్యక్షుడు దాసరి చింతలయ్య, అల్లభకస్,హమీడ్,అన్నయ్య పలుగొనరు ఆయన నటించిన హిట్ చిత్రాలు దేవత సోగ్గాడుజీవన తరంగాలు జొబు దొంగ స్వయం వరం చెలలు కాపురం జగన్ కలంతకుడు హలో గురూ ఏమండీ ఆవిడ వచ్చింది అనేక కుటుంబ చిత్రాలు తీసి మంచి పేరు తెచ్చుకున్న నటుడు శ్రీ శోభన్ బాబు గారు అని శోభన్ బాబు తీసిన సినిమాలు గురించి విద్యార్థులకు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య జానకి రామ్ విజయ్ ప్రసాద్ దస్తగిరి అయుబు చాకురేవుల ఆఫీస్ ఫక్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఏపీ అసెంబ్లీ సమావేశాలు... కీలక కమిటీల ఏర్పాటు

ఏపీ అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతుండగానే కీలక కమిటీల నియామకం చేపట్టారు. 2025-26 అసెంబ్లీ కమిటీలను ప్రభుత్వం ప్రకటించింది. ఒక్కో కమిటీలో ఏడుగురు సభ్యులను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కమిటీలు ఏడాదిపాటు పనిచేయనున్నాయి. అసెంబ్లీ రూల్స్ కమిటీ ఛైర్మన్‌గా అయ్యన్నపాత్రుడు, ప్రభుత్వ హామీల కమిటీ ఛైర్మన్‌గా కామినేని శ్రీనివాస్, ఎథిక్స్ కమిటీ ఛైర్మ్‌గా మండలి బుద్ధ ప్రసాద్, ప్రివిలేజెస్ కమిటీ ఛైర్మన్‌గా పితాని సత్యనారాయణ, పిటిషన్ల కమిటీ ఛైర్మన్‌గా రఘురామకృష్ణంరాజు మితులయ్యారు.




# భారత్ ఫుట్ వేర్ షాపును ప్రారంభించిన ఎన్ఎండి ఫిరోజ్.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ మార్చి 20:** నంద్యాల పట్టణంలోని బస్టాండ్ దగ్గర నూతనంగా చింతలపల్లి సుధాకర్ రావు ఏర్పాటుచేసిన భారత్ ఫుట్ వేర్ షాపును నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ ఫుట్ వేర్ షాప్ ను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని ఇక్కడ తక్కువ ధరలకు నాణ్యమైన ప్రముఖ ప్రసిద్ధి చెందిన కంపెనీల ఫుట్ వేర్ లు లభించునని ఈ అవకాశాన్ని నంద్యాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జాకీర్, రాజేశ్వర్ రెడ్డి, సుధాకర్, బాలచంద్రుడు, బద్రిశెట్టి రవి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు ఆరు వారాల

## బిల్లులు ఇవ్వకుంటే బ్రతుకు సాగేదెలా..?

**-ప్రశ్నించిన సిపిఐ (యంయల్) లిబరేషన్ జిల్లా నాయకులు పిక్కిలి వెంకటేశ్వర్లు.**



**ఆంధ్ర ప్రగతి జుపాడుబంగ్లా మార్చ్ 20:** జూపాడుబంగ్లా మండలంలోని మండ్లెంగ్రామంలో సిపిఐ (యంయల్)లిబరేషన్ మరియు అఖిల భారత కిసాన్ మహాసభ ఆధ్వర్యంలో ఉపాధి కలీలతో సమావేశం నిర్వహించారు.అనంతరం సిపిఐ(యంయల్)లిబరేషన్ జిల్లా నాయకులు పిక్కిలి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... ఉపాధి హామీ చట్టంలో పని చేసిన కూలీలకు నుంచి కూలిడబ్బులు విడుదల చేయడంలో బీజేపీ కేంద్ర ప్రభుత్వం తీవ్ర అలసత్వం ప్రదర్శిస్తుందన్నారు.ఉపాధి హామీ చట్ట ప్రకారం ప్రతీ వారం బిల్లులు చెల్లించకుండా చట్టాన్ని తుంగలో తొక్కి బిల్లులు విడుదల చేయకపోవడం దుర్మార్గమన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడంలో భాగంగానే డబ్బులు విడుదల చేయడం లేదన్నారు. దీంతో కూలీలు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పెండింగ్లో ఉన్న వేతనాలను తక్షణమే మంజూరు చేయాలని ఉపాధి పనుల దగ్గర టెంట్లు మజ్జిగ మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలని గట్టిగా ఉండే ప్రాంతాల్లో పనులు పెట్టడం వలన కూలి గిట్టుబాటు కావడం లేదన్నారు మెత్తటి ప్రాంతాల్లో పనులు కల్పించాలని వితంతువులు వికలాంగులకు ఒంటరి మహిళలకు ప్రత్యేకమైన పనులు చూపాలని ఐదు కిలోమీటర్ల పరిధిలో ఉపాధి హామీ పనులు చేపడితే రవాణా ఖర్చులు ప్రభుత్వం వారి అకౌంట్లో జమ చేయాలని అదేవిధంగా దినసరి కూలి 600. రూపాయలు ఇవ్వాలని. 200.రోజులు పని దినాలు కల్పించాలని సమ్మర్ అలవెన్స్ 30 శాతం ఇవ్వాలని వంద రోజులు పని చేసిన వారికి గడ్డపార పికాసి చలికా తట్ట గంపలు ఇవ్వాలని డిమాండ్ చేశారు లేకపోతే ఎండిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐకెఎం నాయకులు చేరుకుచెర్ల సుధాకర్ వ్యవసాయ కూలీలు శ్రీనివాసులు రాజు సుధాకర్ ఈశ్వరయ్య మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాలలో పేదలకు ఇండ్ల స్థలాలు వచ్చేవరకు పోరు ఆగదు.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 20:** ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఎమ్మార్వో కార్యాలయం దగ్గర సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ అధ్యక్షతన అర్జీదారులతో ధర్నా నిర్వహించి అనంతరం ఎమ్మార్వో ప్రియదర్శిని కి వ్యక్తిగత అర్జీలు ఇవ్వడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్ ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షులు లక్ష్మీదేవి పట్టణ కన్వీనర్ సుశీలమ్మ గోస్పాడు సిపిఐ కార్యదర్శి హరినాథ్ హాజరైనారు. అనంతరం సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్ సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో ఇల్లు లేని నిరుపేదలు ఒక్కో ఇంట్లో రెండు మూడు సంసారాలు ఉంటూ జీవిస్తున్నారు. అటువంటివారిని సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో నంద్యాల లోని వార్డు తిరిగి లబ్ధిదారులను వెరిఫై చేయడం జరిగింది. అర్జీ దారులతో ఎమ్మార్వో కార్యాలయం దగ్గర ధర్నా చేసి ఎమ్మార్వో కు వ్యక్తిగత ఆర్జీ లు ఇప్పించడం జరిగింది. ఎమ్మార్వో మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలను గుర్తించి తప్పక వారికి ఇండ్ల స్థలాలు వచ్చే విధంగా చేస్తామని హామీ ఇచ్చారు. నంద్యాల పట్టణంలో హర్హులైన నిరుపేదలకు ఇంటి స్థలాలు వచ్చేంతవరకు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ముందుండి పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు సుబ్బరాయుడు మా భాష మాలిక్. హుస్సేన్ తో పాటు 150 మంది ఇంటి స్థలాల అర్జీ దారులు పాల్గొన్నారు.

# ముగిసిన కామెరూన్ -2కె 25 ఇంటర్నేషనల్ ఐటీ ఫెస్ట్.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి20**

శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాల నందు మంగళవారం నాడు డిపార్టుమెంటు ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ ఆధ్వర్యంలో కామెరూన్ -2కె 25 " అని పేరుతో జాతీయ స్థాయి ఐటీ మీట్ ను ఉపాధ్యాయులు మరియు విద్యార్థులను ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన పోటీలు అయినా కోడ్ క్వెస్ట్, టెక్నికల్ క్విజ్, పేపర్ ప్రెజెంటేషన్,మైండ్ మారథాన్,కల్చరల్ యాక్టివిటీస్ వంటివి పూర్తయిన తదనంతరం కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ జి. రామకృష్ణారెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ కేబీవీ సుబ్బయ్య , కళాశాల డైరెక్టర్ జి హేమంత్ రెడ్డి , హెడ్ ఆఫీస్ ది కంప్యూటర్ డిపార్ట్మెంట్ డాక్టర్ యు వి ఎస్ కుమార్, కన్వీనర్స్ వెంకట్రావు మరియు దివ్య లత మరియు కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు అలాగే ఇతర కళాశాలలు అయినా సెయింట్ జోసెఫ్ డిగ్రీ కాలేజ్ (కర్నూ లు), సాయి పరమేశ్వర డిగ్రీ కాలేజ్ (జమ్మలమడుగు), ఎస్పీవై రెడ్డి డిగ్రీ కాలేజ్ (నంద్యాల), గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ (బనగానపల్లి), గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ (ఎర్రగుంట్ల), నేషనల్ డిగ్రీ కాలేజ్ (నంద్యాల) ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.





సాయి పరమేశ్వర డిగ్రీ కాలేజ్ (జమ్మలమడుగు) విద్యార్థులు మరియు ఉపాధ్యాయులను వారు పాల్గొన్న ఈ కామెరూన్ ఫెస్ట్ లోని అనుభవాలను పంచుకున్నారు. మేము ఇక్కడికి రావడం మాకు ఎంతో సంతోషంగా ఉంది అలాగే మేము ఇక్కడికి వచ్చినప్పటి నుంచి ఇక్కడి ఉపాధ్యాయులు కానీ విద్యార్థులు కానీ మమ్మల్ని ఎందుకు చక్కగా ఆహ్వానించారు మరియు మాకు ఎటువంటి సందేహాలు న్న ఎంతో చక్కగా వివారించారు. అలాగే ఇక్కడ ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు సరైన అవగాహన మరియు ప్రతిభను కనబరిచే విధంగా చేయడం మాకు ఎంతగానో నచ్చింది అని తెలిపారు. సెయింట్ జోసెఫ్ డిగ్రీ కాలేజ్ (కర్నూలు) ఉపాధ్యాయులు మరియు విద్యార్థులను ఈ కామెరూన్ ఫెస్ట్ లో పాల్గొని వారి అనుభవాలను తెలియజేశారు. నిర్వహించిన పోటీలు అన్ని మాకు ఎంతో ఉత్సాహాన్ని కలిగించాయి అలాగే మేము వాటి నుంచి కొన్ని విషయాలు కూడా తెలుసుకున్నాము .. మాకు ఈ పోటీలలో టెక్నికల్ క్విజ్ బాగా నచ్చింది అని తెలిపారు.

కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ జి. రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని ఇంత చక్కగా నిర్వహించడం ఆనందంగా ఉంది ఇందుకు విద్యార్థులకు మరియు వారికి సూచనలిస్తూ నిర్వహించిన ఉపాధ్యాయులకు నా ప్రత్యేక అభినందనలు. అలాగే ఇక్కడికి విచ్చేసిన ఇతర కళాశాల నుంచి వచ్చిన విద్యార్థులకు మరియు ఉపాధ్యాయులకు నా ధన్యవాదాలు అలాగే పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు నా అభినందనలు.. మీరు ఇందులో గెలుపొందడం లేదా ఓడిపోవడం అన్నది తర్వాత విషయం మీరు పాల్గొనడం అనేది ముఖ్యం, మీరు దీని నుండి కొత్త విషయాలను తెలుసుకోవడం చాలా అవసరం ఇప్పుడు మన విద్యాసంస్థలో చాలా మార్పులు వస్తున్న వాటిని మనం గమనించాలి.. మనదేశంలో ఇప్పటికే నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ అనే పేరుతో విద్యా సంవత్సరంలో ఒక మార్పును ప్రవేశపెడుతున్నారు 2047 సంవత్సరానికి మన దేశంకి స్వాతంత్రం వచ్చి 100 సంవత్సరాలు పూర్తవుతుంది అప్పటిలో మన దేశం అన్నింటిలోనూ గొప్ప మార్పులను సాధించాలని అందుకు విద్యాసంస్థలు ముఖ్యమైనవి అని అందులో కొత్త కొత్త మార్పులను తీసుకొస్తున్నారు, దానికోసం విద్యార్థులు కొత్త విషయాలు తెలుసుకుంటూ ఉన్నత స్థాయిలో ఉండాలి అని తెలియజేసారు.

కళాశాల డైరెక్టర్ జి. హేమంత్ రెడ్డి గారు మాట్లాడుతూ ముందుగా ఇక్కడికి ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి ఎంతో ఉత్సాహంతో వచ్చిన అందరికీ మా ప్రత్యేక ధన్యవాదాలు, మేము గత 15 సంవత్సరాల నుంచి ఈ కళాశాలలో ఈ కామెరూన్ ఫెస్ట్ నీ నిర్వహిస్తున్నాం, మీరు ఈరోజు ఈ కార్యక్రమానికి వచ్చినందుకు ఎంతోకొంత కొత్త విషయాలను మన పరిజ్ఞానంలో వస్తున్న మార్పులను తెలుసుకున్నారని భావిస్తున్నాను, మీరు ఇందులో గెలవడం అనేది ముఖ్యమైన విషయం కాదు ఇందులో పాల్గొని వస్తున్న మార్పులను కొత్త విషయాలను తెలుసుకోవడం ముఖ్యం..మీరు ఇక్కడికి వచ్చినందుకు ఆనందంగా మా కార్యక్రమంలో పాల్గొన్నారు అని భావిస్తున్నాం..మీరు మీ ప్రతిభను కనబరచడానికి మరియు మీ నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి ఇటువంటి వేదికలో మీకు ఎంతగానో ఉపయోగపడతాయి అని , అందరికీ అభినందనలు తెలియజేశారు.

కన్వీనర్ వెంకట్రావు మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి ముఖ్య కారణమైన చైర్మన్ సర్ మరియు డైరెక్టర్ సార్ కి అలాగే కార్యక్రమాన్ని ఎంతో చక్కగా నిర్వహించిన విద్యార్థులకు నా అభినందనలు. మీరు మీలో ఉన్న ప్రతిభని చూపించడానికి మీది ఒక మంచి వేదికగా ఉపయోగపడింది అని అనుకుంటున్నాము, మీరు మీ నైపుణ్యాలను మెరుగుపరచుకోవడానికి అలాగే మీ ఆలోచనలను , పరిజ్ఞానంలో వస్తున్న మార్పులను తెలుసుకొని ముందుకెళ్లడానికి ఇటువంటి వేదికలు మీకు ఎంతో చక్కగా ఉపయోగపడతాయి. ఇందులో గెలవలేని వారు బాధపడాల్సిన అవసరం లేదు గెలుపు ఓటముల కంటే పాల్గొనడం మరియు తెలుసుకోవడం అనేది ముఖ్యం అని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో నిర్వహించిన పోటీలు అయిన కోడ్ క్వెస్ట్, టెక్నికల్ క్విజ్, పేపర్ ప్రెజెంటేషన్,మైండ్ మారథాన్,కల్చరల్ యాక్టివిటీస్ లలో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.

## త్వరలోనే తెలుగుదేశంలో చేరుతా

### వైకాపా మోసాలను తట్టుకోలేకే రాజీనామా

### ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ వెల్లడి

గుంటూరు, **ఆంధ్ర ప్రగతి మార్చి20**



ఎలాంటి షరతులు లేకుండానే తెలుగుదేశం పార్టీ లో చేరతానని ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసిన మర్రి రాజశేఖర్ తెలిపారు. గుంటూరులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వైకాపా అధినేత జగన్ వైఖరి, మోసం వల్లే ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నా. కాంగ్రెస్ పార్టీలో ఉన్న నేను.. 2011లో వైకాపాలో చేరా. దాదాపు 14 ఏళ్లు ఉమ్మడి గుంటూరు జిల్లాలో వైకాపా బలోపేతానికి కృషి చేశా. 2019 ఎన్నికల్లో విజయం ఖాయం అనుకుంటున్న వేళ మరో వ్యక్తిని తీసుకొచ్చి నిలబెట్టారు. పార్టీ అధికారంలోకి వస్తే నన్ను ఎమ్మెల్సీ చేసి మంత్రి పదవి ఇస్తానని జగన్ బహిరంగంగా హామీ ఇచ్చారు. జగన్ మాట విని కార్యకర్తలు, అభిమానులు పార్టీ విజయం కోసం పనిచేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్ మాట తప్పి వేరే వారికి మంత్రి పదవి ఇచ్చారు. ప్రతి ఎమ్మెల్సీ ఎన్నికల వేళ మర్రి రాజశేఖర్‌కు పదవి అంటూ మోసం చేశారు. పార్టీ కోసం నిస్వార్థంగా పనిచేసిన నాకు కనీస గౌరవం ఇవ్వలేదు. చిలకలూరిపేట నుంచి గెలిచిన వ్యక్తి 2024లో గుంటూరుకు వెళ్లారు. అప్పుడు కూడా నియోజకవర్గంలో నన్ను సంప్రదించకుండా.. నన్ను కాదని వేరే వారిని నిలబెట్టారు. ఎన్నికల్లో ఓటమి తర్వాత తిరిగి నియోజకవర్గ బాధ్యతలు అప్పగించారు. గుంటూరులో 53వేల ఓట్ల తేడాతో ఓడిపోయిన వారికి తిరిగి నియోజకవర్గ బాధ్యతలు అప్పగించారు. నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి పనిచేసిన నన్ను, కార్యకర్తలను కనీసం సంప్రదించలేదు. అందుకే వైకాపాకు రాజీనామా చేస్తున్నా. ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసిన తర్వాతే పార్టీ మారుతున్నా. ఆత్మగౌరవం కోసమే వైకాపాను వీడుతున్నా. త్వరలో తెలుగుదేశం పార్టీలో చేరతా' అని మర్రి రాజశేఖర్ తెలిపారు.

## హమాస్‌కు మద్దతుగా సోషల్ మీడియా ప్రచారం

### అమెరికాలో భారత విద్యార్థి బాదర్ ఖాన్ అరెస్ట్

వాషింగ్టన్, **ఆంధ్ర ప్రగతి మార్చి20** పాలస్తీనా ఉగ్రవాద సంస్థ హమాస్ తరపున సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారన్న ఆరోపణలతో భారతీయ విద్యార్థి బాదర్‌ఖాన్ సూరిని అమెరికా భద్రతా అధికారులు అదుపులోకి తీసుకున్నారు. బాదర్ ఖాన్ వాషింగ్టన్‌లోని జార్జ్‌టౌన్ విశ్వవిద్యాలయంలో రీసెర్చర్‌గా ఉన్నారు. సోమవారం అర్ధరాత్రి వర్జీనీయాలోని ఆయన నివాసం వద్ద ఫెడరల్ ఏజెంట్లు– ఆయన్ని అరెస్టు చేశారు. ఆయన వీసాను కూడా రద్దు చేసినట్లు– యుఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోంల్యాండ్ సెక్యూరిటీ–స్ (డిహెచ్ఎస్) తెలిపింది. సోషల్ మీడియాలో హమాస్‌కు మద్దతు ప్రచారం చేయడంతో.. అతన్ని అదుపులోకి తీసుకున్నామని, ఆయన్ని భారత్‌కు పంపించే ప్రయత్నాలు చేస్తున్నట్లు– డిహెచ్ఎస్ స్పష్టంచేసింది. కాగా, తన అరెస్టు, బహిష్కరణపై బాదర్‌ఖాన్ ఇమ్మిగ్రేషన్ కోర్టులో సవాల్ చేశారు. తన భార్య పాలస్తీనా మూలాలు ఉండడంతోనే అమెరికా ప్రభుత్వం ఈ చర్యలకు దిగిందని, తనకు ఎలాంటి నేర చరిత్ర లేదని బాదర్ ఖాన్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. బాదర్‌ఖాన్ భారత్‌కు చెందిన వ్యక్తి. అయితే అతని స్వస్థలంకి సంబంధించిన వివరాలపై స్పష్టత లేదు. అయితే అతని విద్యాభ్యాసం భారత్‌లోనే గడిచినట్లు– తెలుస్తోంది. న్యూఢిల్లీలోని జామియా మిల్లియా ఇస్లామియా యూనివర్సిటీలో పీస్ అండ్ కాన్‌ఫ్లిక్ట్ స్టడీస్‌పైన పిహెచ్‌డి చేశారు. ఆ తర్వాత ఇరాక్, ఆఫ్గనిస్తాన్‌లో శాంతిస్థాపనకు సంబంధించిన అంశాలపై పరిశోధనలు చేశారు. అమెరికాకు వలస వెళ్లిన బాదర్.. మఫెజ్ అహమద్ యూసఫ్ అనే పాలస్తీనా మూలాలు ఉన్న అమెరికన్ పౌరురాలిని వివాహం చేసుకున్నారు. అయితే ఆమె తండ్రి హమాస్‌లో కీలక నేత అయిన అహ్మద్ యూసెఫ్‌గా డిహెచ్ఎస్ ప్రకటించింది.

## రుషికొండ భవనాలపై ఆలోచన చేస్తున్నాం

### ఏసి సద్దాంగా ఊహించుకున్న జగన్

### అందుకే 700 కోట్లతో భవనాల నిర్మాణం

### జగన్‌పై మంత్రి లోకేశ్ విమర్శలు



విజయవాడ, **ఆంధ్ర ప్రగతి మార్చి20:**

వైసీపీ నేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తనను తాను ఏపీ సద్దాం హుస్సేన్ గా ఊహించుకున్నారని మంత్రి లోకేశ్ మండిపడ్డారు.. 30 ఏళ్ల పాటు– పదవిలో కొనసాగుతానని కలలు కన్నారంటూ లోకేష్ ఎద్దేవా చేశారు. రుషికొండలో నిర్మించిన విలాసవంతమైన ప్యాలెస్ పై స్పందిస్తూ.. పైవిధంగా వ్యాఖ్యానించారు. రుషికొండ ప్యాలస్ గురించి నారా లోకేష్ మాట్లాడుతూ.. 'తొలుత ఇది ఏపీ ప్రభుత్వ పర్యాటక శాఖ ప్రాజెక్ట్.. తర్వాత అది శీశ్ మహల్ గా మారింది. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తనను తాను ఏపీ సద్దాం హుస్సేన్ గా భావించారు. అందుకే మరో 30 ఏళ్ల పాటు తానే పదవిలో ఉంటానని నమ్మి.. అంత విలాసవంతమై భవనాన్ని నిర్మించారని చెప్పుకొచ్చారు. లోకేష్ మాట్లాడుతూ.. 'మా తాత, నాన్న ఇద్దరు ముఖ్యమంత్రులగా పని చేశారు. కానీ వారి హయాంలో నేను ఇంత విలాసవంతమైన భవనాన్ని, ఇంత పెద్ద గదులను చూడలేదు. శీశ్ మహల్ నిర్మాణం కారణంగా పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల శాఖ రాష్ట్ర ప్రభుత్వం మీద 200 కోట్ల రూపాయల జరిమానా విధించింది' అని తెలిపారు. 'వైసీపీ అధ్యక్షుడిది చాలా చిన్న కుటుంబం. ఆయన తల్లి, సోదరిలను కుటుంబం నుంచి పంపించి వేశారు. ప్రస్తుతం ఆయన, భార్య, పిల్లలు మాత్రమే ఉన్నారు. కేవలం నలుగురు కుటుంబ సభ్యుల కోసం 700 కోట్ల రూపాయల ఖర్చు చేశారు. ఆఖరికి ప్రధాన మంత్రి కూడా ఇంత పెద్ద ఇంట్లో నివాసం ఉండరని చెప్పుకొచ్చారు. తమ ప్రభుత్వం ఆ భవనాన్ని ఎలా వినియోగించుకోవాలి అనే అంశంపై ఆలోచనలు చేస్తుంది అని తెలిపారు.

-------------------

## అప్రూవర్ గా మారిపోతా..

### వివేకా కేసులో ఏ2 సునీల్ యాదవ్ మరో సంచలనం!

విజయవాడ, **ఆంధ్ర ప్రగతి మార్చి20:**



మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో కీలక పరిణామాం చోటుచేసుకుంది. ఈ కేసులో ఏ2గా ఉన్న సునీల్ యాదవ్ కూడా అప్రూవర్ గా మారిపోతాననే సంకేతాలిస్తున్నాడు. వివేకానందరెడ్డి హత్య ఎందుకు జరిగింది? ఈ హత్యకు కుట్ర పన్నింది ఎవరు? అన్న విషయాలు తనకు పూర్తిగా తెలుసునని, అవన్నీ కోర్టులో చెప్పేస్తానని గురువారం మీడియాకు వెల్లడించాడు సునీల్ యాదవ్. తనకు ప్రాణ హాని ఉందని చెబుతున్న సునీల్ యాదవ్ ఈ రోజు కడప ఎస్పీ కార్యాలయానికి వచ్చారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చిన్నాన్న, మాజీ మంత్రి వివేకానందరెడ్డి ఆరేళ్ల క్రితం హత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ కేసులో ఇప్పటివరకు సీఐడీ చార్జిషీటు వేయకపోవగా, ఈ ఆరేళ్ల కాలంలో ఆరుగురు కీలక సాక్ష్యులు మరణించారు. ఇదే సమయంలో తనకు ప్రాణహాని ఉందంటూ నిందితులు, అప్రూవర్ గా మారిన సాక్షి దస్తగిరి చెబుతున్నాడు.ఇక ఏ2 సునీల్ యాదవ్ ను కూడా పులివెందులకు చెందిన కొందరు వైసీపీ నేతలు బెదిరిస్తున్నట్లు ఆరోపిస్తున్నాడు. చంచల్ గూడ జైలులో కూడా తనను హతమార్చేందుకు ప్లాన్ చేశారని, తనకు ప్రాణభయం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నాడు. తనకు రక్షణ కల్పించాలని పోలీసులను వేడుకుంటున్నాడు. వివేకా హత్య వెనుక చాలా కుట్ర ఉందని, దీనిపై తాను ఇన్నాళ్లు మౌనంగా ఉన్నానని, అనేక బాధలు పడ్డానని సునీల్ యాదవ్ చెబుతున్నాడు. అయితే ఇప్పుడు తననే బెదిరిస్తున్న పరిస్థితి ఎదురవుతోందని అన్నాడు. వివేకా దారుణ హత్య వెనుక కుట్ర చేసింది ఎవర్నది త్వరలోనే చెబుతానని సునీల్ యాదవ్ ప్రకటించాడు. దీంతో వైసీపీ శ్రేణులు ఉలిక్కిపడుతున్నాయి. కాగా, వివేకా హత్య కేసు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. మాజీ ముఖ్యమంత్రి జగన్ కు స్వయంగా చిన్నాన్న అయినప్పటికీ గత ఐదేళ్లలో నిందితుల అరెస్టు, కేసు విచారణకు అనేక సమస్యలు ఎదురయ్యాయని విమర్శలు ఉన్నాయి. దీంతో కూటమి ప్రభుత్వమైన తమకు న్యాయం చేయాలని వివేకా కుమార్తె సునీత కోరుతున్నారు. ఇక ఇదే కేసులో అప్రూవర్ గా మారిన దస్తగిరి కూడా ప్రాణహాని అంటూ భయపడుతున్నాడు.

# నాగబాబు ఆగాల్సిందేనా ?

విజయవాడ, **ఆంధ్ర ప్రగతి మార్చి20:**

ఏపీ మంత్రివర్గం ఏర్పాటు అయి ఏప్రిల్ 12 నాటికి పది నెలలు నిండుతాయి. పాలనాపరంగా చూసుకుంటే అది తక్కువ సమయమే. ఎందుకంటే తమ శాఖల మీద మంత్రులు ఇపుడే పట్టు సాధించారు. రానున్న కాలంలో వారి పనితీరు ఇంకా చూపించాల్సి ఉంది. అందువల్ల మంత్రులను రీషఫలింగ్ పేరుతో ఎవరూ ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేయరు. ఏపీలో చూస్తే చంద్రబాబు వంటి అనుభవశాలి అధికారంలో ఉన్నారు. ఆయన ఒక నిర్ణయం తీసుకోవాలీ అంటే ఎన్నో ఆలోచిస్తారు. ఆషామాషీగా బాబు డెసిషన్స్ ఉండవని అందరికీ తెలుసు. ఆయన మంత్రులకు దిశా నిర్దేశం చేస్తూ పనితీరు మెరుగుపరచుకోవాలని సూచిస్తారు తప్పించి వారిని ఇప్పటికిప్పుడు మార్చే ఆలోచన ఏదీ చేయరు అని అంటున్నారు. గతంలో టీడీపీ ట్రాక్ రికార్డు చూసిన మొదట మూడేళ్ళూ మంత్రివర్గం అలాగే ఉంచి చివరి రెండేళ్ళలో ఏమైనా మార్పులు చేర్పులూ చేపడతారు. అది 2017లో చేసి కొంతమందిని తీసుకుని కొందరికి శాఖలు మార్చారు. ఇక ఇపుడు చూసినా అదే విధానం ఆయన కొనసాగిస్తారు అని అంటున్నారు. అంటే 2024లో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వంలో ఏమైనా మార్పులు చేర్పులూ చేయాలీ అంటే 2027 జూన్ దాకా ఆగాల్సిందే అని అంటున్నారు. అలా ఆగడానికి మరో కారణం కూడా ఉంది అని అంటున్నారు. 2027లో పెద్ద ఎత్తున ఎమ్మెల్సీ



పదవులు ఖాళీ అవుతాయి. అవన్నీ కూటమికే చెందుతాయి. అలా ఎమ్మెల్యేలు కాని వారు హామీలు ఇచ్చిన వారికి ముందు చట్ట సభలలో చోటిచ్చి వారిలో అర్హులకు మంత్రి పదవులు ఇచ్చేందుకు వీలుగా అప్పుడు ఏమైనా మార్పులు చేపడతారు అని అంటున్నారు. ప్రస్తుతానికి అయితే ఇదే మంత్రివర్గం కొనసాగుతుంది అని అంటున్నారు. ఇక సడెన్ గా ఎవరిని అయినా తీసుకోవాల్సిన ప్రత్యేక పరిస్థితులు అయితే లేవని అంటున్నారు.

నాగబాబుకు మంత్రి పదవి హామీ అయితే ఉంది. కానీ ఎపుడు తీసుకోవాలన్నది ముఖ్యమంత్రి విచక్షణ మీదనే ఆధారపడి ఉంటుందని అంటున్నారు. అదే సమయంలో మంత్రివర్గంలో మార్పులు జరిగితే ఆ విషయంలో మిగిలిన వారి నుంచి అసంతృప్తులు లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత కూడా సీఎం గా ఆయన మీద ఉంది. ఇక నాగబాబు ఒక్కరికే మంత్రి పదవి ఇస్తే బీజేపీకి టీడీపీలోని ఆశావహులకు కూడా ఒకింత అసంతృప్తితో పాటు రాజకీయ అలజడి ఎంతో కొంత రేగే అవకాశం ఉందని అంటున్నారు. . హైకోర్టు కీలక వ్యాఖ్యలు! దాంతో పాటు చట్టసభలకు నాగబాబు కొత్త కాబట్టి కొంతకాలం ఆయన ఎమ్మెల్సీగా తన పనితీరు కనబరచిన తరువాత మంత్రి పదవి ఇస్తే రాణిస్తారు అన్న ఆలోచన కూడా ఉండొచ్చు అని అంటున్నారు. ఎమ్మెల్సీ పదవి పిఠాపురం వర్మకు 2027లో ఇస్తామని ఒక హామీ అయితే ఇపుడు ఉంది. దాంతో ఆయనతో పాటు మరికొందరికి ఆ హామీని తీర్చి వారిని కూడా చట్ట సభలకు తెస్తే ఆ మీదట నాగబాబు సహా ఎవరికి ఏ పదవి ఇచ్చినా ఇబ్బంది ఉండదని కూడా భావిస్తున్నారు అని అంటున్నారు. మొత్తానికి చూస్తే కనుక నాగబాబు ఎమ్మెల్సీ అయ్యారు. ఆయన ఈ నెల 30న బాధ్యతలు స్వీకరిస్తారు. ఈ కొత్త హోదాలో ఆయన ముందుకు సాగాల్సి ఉంటుంది. మంత్రి పదవి అంటే మాత్రం కొంతకాలం ఆగాల్సిందే అన్నది ప్రచారంలో ఉంది. చూడాలి మరి ఏమి జరుగుతుందో

## టి బి వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలి.

-డోన్ డిప్యూటీ తాసిల్దార్ సునీల్ రాజా.

-సామాజిక వేత్త డోన్ పి. మహమ్మద్ రఫిసామాజికవేత్త ఏ ఈ నాగరాజు.







**ఆంధ్రప్రగతి డోన్ మార్చి 20:** డోన్ పట్టణంలోని ఎమ్మార్వో ఆఫీస్ నందు సామాజిక వేత్తలు డోన్ పి మహమ్మద్ రఫి, ఏఈ నాగరాజు ఆధ్వర్యంలో డోన్ డిప్యూటీ తాసిల్దార్ సునీల్ రాజా అధ్యక్షతన ప్రభుత్వం విడుదల చేసినటువంటి క్షయ నిర్మూలన కరపత్రాన్ని ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ...మన దేశం టిబి వ్యాధిని నిర్మూలించడానికి అన్ని ప్రభుత్వ వైద్యశాలల్లో ఉచితంగా పూర్తి స్థాయి లో వైద్యాన్ని అందిస్తుంది ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. డోన్ డిప్యూటీ తాసిల్దార్ సునీల్ రాజా విడుదల చేసిన కరపత్రాలను సామాజికవేత్తలు పి. మహమ్మద్ రఫి ,ఏఈ నాగరాజు ప్రజలకు పంపిణీ చేసి అవగాహణ కల్పించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ మస్తాన్, సీనియర్ అసిస్టెంట్ ఉపేంద్ర ,రామాంజనేయులు ,జి. మనోజ్, యూనస్, శ్యాంసుందర్రావు, ఎమ్మార్వో ఆఫీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్బంగా డోన్ డిప్యూటీ తాసిల్దార్ సునీల్ రాజా, సామాజికవేత్త ఏ ఈ నాగరాజు,సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి లు మాట్లాడుతూ టి బి వ్యాది పై ప్రతి ఒక్కరికి అవగాహణ అవసరమని తెలిపారు. టిబి (క్షయ )వ్యాధి నివారణ కార్యక్రమాన్ని పటిష్టపరచడానికి భారత ప్రభుత్వం టిబి ని నోటిఫియబుల్ వ్యాధి గా నిర్ధారించారు. మన దేశంలో టిబి వ్యాధిని నిర్మూలించడానికి అన్ని ప్రభుత్వ వైద్యశాలల్లో ఉచితంగా పూర్తి స్థాయి లో వైద్యాన్ని అందిస్తుంది. ఈ విషయాన్ని మన భారతదేశంలోని ప్రతి ఒక్కరు అవగాహణ కలిగి ఉండి మనకు తెలిసిన వారందరికి తెలియజేయవలసిన భాద్యత ప్రతి ఒక్కరి పై ఉన్నది. అందరం కలిసి టిబి వ్యాధిని తరిమి కొడదామని డోన్ డిప్యూటీ తాసిల్దార్ సునీల్, సామాజికవేత్తలు పి.మహమ్మద్ రఫి, ఏఈ నాగరాజులు పిలుపునిచ్చారు.

# సాంకేతిక పరిజ్ఞానంతోనే నేరాల నియంత్రణ...

## ఆధునిక సాంకేతికతతో నేరస్థులపై నిఘా ఉంచాలి...

### పోలీసు అధికారులతో సమీక్ష...జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

**కర్నూలు ఆంధ్ర ప్రగతి మార్చి20:**
పోలీసులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి,నేరాల నియంత్రణతో పాటు నేరస్థులను పట్టుకోవాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు.గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు,ఎస్సైలతో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో వర్చువల్ విధానంలో పాల్గొన్న సిఐడి ఐజి వీనిత్ బ్రిజ్ లాల్ తో జిల్లా ఎస్పీ చర్చించారు. సిఐడి ఐజి సిసిటిఎన్ఎస్ గురించి జిల్లా ఎస్పీతో వివరాలు అడిగితెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పోలీసు అధికారులతో మాట్లాడుతూ కర్నూలు,పత్తికొండ, ఆదోని,ఎమ్మిగనూరు సబ్ డివిజన్ లో దీర్ఘకాలంగా ఉన్న పెండింగ్ కేసుల గురించి జిల్లా ఎస్పీ సమీక్షించి ఆరా తీశారు.పోలీసుస్టేషన్ల వారీగా కేసుల పెండింగ్ కు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. పలు సలహాలు, సూచనలు చేశారు.కేసు నమోదు నుంచి అభియోగ పత్రాలు దాఖలు వరకు ప్రతి అంశాన్నీ సీసీటీఎన్ఎస్ అప్లికేషన్‌లో నమోదు చేయాలన్నారు.

పోలీసు స్టేషన్లలో నమోదయ్యే కేసుల వివరాలను ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా సిసిటిఎన్ఎస్‌లో ఎప్పటికప్పుడు పొందుపర్చాలన్నారు. అన్ని వివరాలు నమోదు చేయడం వల్ల కేసులు,వ్యక్తుల పూర్తి సమాచారం తెలుస్తుందని అది అందరికీ ఉపయోగపడేలా దోహదపడుతుందని చెప్పారు.ప్రతి పోలీస్ స్టేషన్ సిడి పైళ్ళను ఆయా పోలీసు అధికారులు సిసిటిఎన్ఎస్ లో




నమోదు చేసారో లేదా అని ఆరా తీశారు. సీసీటీఎన్ఎస్‌లో ముఖ్యంగా గ్రేవ్ కేసులు, నాన్ గ్రేవ్ కేసులలో పార్ట్ 1,పార్ట్ 2సీడీలు అప్డేట్‌గా ఉండేలా చూసుకోవాలన్నారు.మర్డర్ కేసుల్లో,174 సిఆర్‌పిసి కేసుల్లో త్వరితగతిన పురోగతి పొందేలా చూసుకుంటూ అభియోగ పత్రాలను వీలైనంత తొందరగా కోర్టులో ధాఖలు చేయాలన్నారు.డిఎస్పీ స్థాయి అధికారులు దర్యాప్తు చేస్తున్నపుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.క్రైమ్ రికార్డు సిడి ఫైల్స్ తయారు చేయడంలో సిసి టిఎన్ ఎస్ లో వివరాలు నమోదు అప్ డేట్ చేయడంలో ఎలాంటి లోపాలు ఉన్నాయో తెలియజేశారు.ఎమి చేయాలి,ఎమి చేయకూడదనే విషయాలను తెలియజేశారు. పోలీసుస్టేషన్ లలో పని చేసే సిసిటిఎన్ ఎస్ పోలీసు సిబ్బందితో మాట్లాడారు.గ్రేవ్ కేసులు,యుఐ కేసులు,మర్డర్,సైబర్ నేరాల కేసులు,పోక్సో కేసులు,మిస్సింగ్ కేసులు,ఎస్సీ ఎస్టీ కేసులు,డ్రంకెన్ డ్రైవ్, ఒపెన్ డ్రింకింగ్ కేసుల గురించి అడిగి తెలుసుకున్నారు.రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు.డ్రంకెన్





డ్రైవ్,ఓపెన్ డ్రింకింగ్ ఆయా పోలీసుస్టేషన్ల పరిధులలో తనిఖీలు నిర్వహించాలన్నారు.సైబర్ నేరాల గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని ఎస్పీ తెలిపారు.ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి.హుస్సేన్ పీరా,ఏఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణ మోహన్,డిఎస్పీలు బాబుప్రసాద్, శ్రీనివాసాచారి,ఉపేంద్రబాబు,హేమలత, భాస్కర్ రావు,ట్రైనీ డీఎస్పీ ఉషశ్రీ, సిఐలు,ఎస్సైలు పాల్గొన్నారు.

# ఆయా శాఖలకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలి

### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు, ఆంధ్ర ప్రగతి మార్చి20:**
రాష్ట్ర ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా జిల్లా అభివృద్ధికి నిర్దేశించిన లక్ష్యాలను సాధించే విధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా జిల్లా అధికారులను ఆదేశించారు...

ఈ నెల 25,26 తేదీల్లో ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో కలెక్టర్ల కాన్ఫరెన్స్ నిర్వహించనున్న నేపథ్యంలో గురువారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ముఖ్యమైన అన్ని శాఖల జిల్లా అధికారులతో అభివృద్ధి కార్యక్రమాల అమలు,పురోగతిపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు..ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా అధికారులకు పలు సూచనలు చేశారు.. వ్యవసాయ శాఖ సమీక్షలో భాగంగా ప్రకృతి వ్యవసాయానికి సంబంధించి ఈ ఏడాది నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ని ఆదేశించారు..వ్యవసాయ యాంత్రీకరణ లో భాగంగా 50 శాతం సబ్సిడీ తో యంత్ర పరికరాలు ఇవ్వడం జరుగుతోందని, మార్చి 31 వ తేది నాటికి గుర్తించిన రైతులకు పరికరాలను ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు.. విలేజ్ లెవెల్ ఫాం మెషినరీ కింద డ్రోన్స్ మంజూరు చేసేందుకు 40 గ్రూప్ లను ఐడెంటిఫై చేయాలని కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు..ఎరువుల పంపిణీ కి సంబంధించి రైతుల నుండి ఐవీఆర్ఎస్ ఫీడ్ బ్యాక్ తీసుకోవడం జరిగిందని, వ్యతిరేకత కు సంబంధించిన వివరాలు తీసుకుని సమస్యలే వైనా ఉంటే పరిష్కరించాలని



కలెక్టర్ ఆదేశించారు.. సాయిల్ శాంపిల్ టెస్ట్ సంబంధించి టెస్ట్ ఫలితాలను వెంటనే ఆన్లైన్ లో అప్లోడ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పశు సంవర్ధక శాఖకు సంబంధించి పెండింగ్ లో ఉన్న గోకులం ల నిర్మాణాలకు మంజూరుకు ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారిని, డ్వామా పిడిని ఆదేశించారు.. అటవీ శాఖ కు సంబంధించి పచ్చదనాన్ని పెంచడంలో జిల్లా వెనుకబడి ఉందని, జిల్లాలో పచ్చదనాన్ని పెంచేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జిల్లా అటవీ శాఖ అధికారిని ఆదేశించారు. పరిశ్రమల శాఖకు సంబంధించి విశ్వకర్మ యోజన కింద లబ్దిదారులకు త్వరితగతిన రుణాలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లీడ్ బ్యాంక్ మేనేజర్ ను ఆదేశించారు. బిసి సంక్షేమ శాఖ సంబంధించిన వసతి గృహాల.

మరమ్మతులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సాంఘిక సంక్షేమ శాఖ కు సంబంధించి 24 హాస్టళ్లకు సంబంధించి రూ. 7.89 కోట్లు మంజూరు అయ్యాయని, ఈ పనులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్



ఆదేశించారు..సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాల్లో మంజూరు అయిన కొత్త టాయిలెట్ ల నిర్మాణాలను కూడా త్వరితగతిన మొదలుపెట్టి పూర్తి చేయాలని ఆర్డబ్ల్యుఎస్ ఎస్ ఈ ని ఆదేశించారు..ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించి రూ. 2.49 కోట్లు మంజూరు అయ్యాయని కలెక్టర్ తెలిపారు..హత్య కేసులకు సంబంధించి, వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగం కల్పించడంలో వేగవంతంగా స్పందించాలని కలెక్టర్ సాంఘిక సంక్షేమ శాఖ అధికారి, డి ఆర్ ఓ ను ఆదేశించారు..పెండింగ్ లో ఉన్న కుటుంబాలకు వెంటనే ఉద్యోగాలు ఇచ్చే ప్రక్రియను పూర్తి చేయాలన్నారు..ఐసిడిఎస్ కి సంబంధించి 146 అంగన్వాడి సెంటర్ లను సాక్షం అంగన్వాడి కేంద్రాలుగా అప్గ్రేడ్ చేస్తున్న సందర్భంగా నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈని ఆదేశించారు...

కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, సీపీఓ హిమ ప్రభాకర్ రాజు, కర్నూలు నగర పాలక సంస్థ కమిషనర్ రవీంద్ర బాబు, జిల్లా అధికారులు పాల్గొన్నారు..

## అసభ్యంగా ప్రవర్తించిన స్కూల్ అసిస్టెంట్ పై సస్పెన్షన్ వేటు.

### -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.



**నంద్యాల, ఆంధ్ర ప్రగతి మార్చి20:**
ప్యాపిలి మండలంలోని ఏనుగుమర్రి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన సాంఘిక శాస్త్ర స్కూల్ అసిస్టెంట్ యం. బొజ్జన్న ను సస్పెండ్ చేసినట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

ప్యాపిలి మండలంలోని ఏనుగుమర్రి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న సాంఘిక శాస్త్ర స్కూల్ అసిస్టెంట్ యం. బొజ్జన్న విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైనందున సంబంధిత ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. విధుల నిర్వహణలో తీవ్ర అలసత్వం వహించడమే కాకుండా విద్యార్థుల పట్ల అసభ్యంగా, దురుసుగా ప్రవర్తించినట్లు మండల విద్యాశాఖ అధికారి, డిప్యూటీ విద్యాశాఖ అధికారి తమ నివేదికల్లో వెల్లడించినట్లు కలెక్టర్ తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు స్కూల్ అసిస్టెంట్ యం. బొజ్జన్నపై తగు చర్యలు తీసుకోవాలని వ్రాతపూర్వకంగా కూడా ఫిర్యాదు చేసినట్లు నివేదికలో తెలిపారన్నారు. పాఠశాల విద్యార్థినులను విచారించగా స్కూల్ అసిస్టెంట్ అసభ్యంగా ప్రవర్తించినట్లు తెలియజేసినట్లు నివేదికలో పేర్కొన్నారు. గతంలో పాఠశాల హెడ్మాస్టర్ స్కూల్ అసిస్టెంట్ ను తన ప్రవర్తన మార్చుకోవాల్సిందిగా హెచ్చరించినప్పటికీ అతని ప్రవర్తల్లో మార్పు రాకపోవడం విచారకరమని నివేదికలో వెల్లడైనట్లు కలెక్టర్ తెలిపారు. విద్యార్థినులపై స్కూల్ అసిస్టెంట్ యం.బొజ్జన్న ప్రవర్తన సరిగా లేని కారణంగా ఉపాధ్యాయుల నీతి, నియమావళి ని ఉల్లంఘించినట్లు నిర్ధారణ అయినందున సంబంధిత స్కూల్ అసిస్టెంట్ ను సస్పెండ్ చేస్తున్నట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఈ నెల 22వ తేదీన డిప్యూటీ సీఎం జిల్లా పర్యటనను విజయవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా

**కర్నూలు, (ఆంధ్ర ప్రగతి మార్చి20:**
22వ తేదీన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జిల్లాకు రానున్నారని, ఇందుకు సంబంధించి ఏర్పాట్లు పకడ్బందీగా చేసి జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. డిప్యూటీ సీఎం ఓర్వకల్లు మండలం పూడి చెర్ల గ్రామ పరిధిలో ఉన్న రైతు పొలంలో ఫార్మ్ పాండ్ కు భూమి పూజ చేసి, తదుపరి బహిరంగ సభలో పాల్గొననున్న సందర్భంగా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తో కలిసి జిల్లా కలెక్టర్ ఏర్పాట్లను పరిశీలించారు..ఈ సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లు, భద్రత గురించి ఎస్పీ తో చర్చించారు. సుమారు 4 వేల మంది వరకు బహిరంగ సభకు హాజరవుతారని, అందుకనుగుణంగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. స్టేజ్ అరేంజ్మెంట్స్, బ్యారికేడింగ్ తదితర ఏర్పాట్లకు సంబంధించి ఆర్ అండ్ బి ఎస్ ఈ కి పలు సూచనలు ఇచ్చారు. వేదికపై చేయవలసిన ఏర్పాట్లను చూసుకోవాలని జడ్పీ సీఈవో



ను ఆదేశించారు. పారిశుధ్య చర్యలు,శిలా ఫలకం ఏర్పాటు, బ్యాక్ డ్రాప్, తాగునీటి సరఫరా, విద్యుత్ సరఫరా, సౌండ్ సిస్టమ్, ఎల్ ఈ డి లు, తదితర ఏర్పాట్లపై తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రోటోకాల్ ప్రకారం అన్ని ఏర్పాట్లు చేయాలని, శుక్రవారం సాయంత్రం ఏర్పాట్లు పూర్తి కావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు ..అనంతరం కలెక్టర్, ఎస్పీ ఓర్వకల్లు ఎయిర్ పోర్ట్ ను సందర్శించి తీసుకోవలసిన చర్యలపై అధికారులకు పలు సూచనలు ఇచ్చారు .ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, జడ్పి సి ఇ ఓ నాసర రెడ్డి ,ఎస్ ఇ పిఆర్



రామచంద్రారెడ్డి,ఎస్ ఇ ఆర్ %డ% బి మహేశ్వర్ రెడ్డి,ఎస్ ఇ ఆర్ డబ్లు ఎస్ నాగేశ్వరరావు, ఎస్ ఇ ట్రాన్స్ కో ఉమాపతి, డిస్టిక్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ శాంత కుమారి , ఆర్ టి సి ఆర్ఎం శ్రీనివాసులు , కర్నూలు ఆర్ డి ఓ సందీప్ కుమార్, డ్వామా పిడి వెంకట రమణయ్య, మెప్మా పి డి నాగ శివ లీల, డి ఐ పి ఆర్ ఓ జయమ్మ , కర్నూలు డి ఎస్ పి బాబు, ప్రసాద్, డి ఎమ్ సివిల్ సప్లైస్ నాగ సుధ ,డి ఎస్ ఓ రాజా రఘువీర్, డిప్యూటీ డి ఏం హెచ్ ఓ భాస్కర్,డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ అవినాష్ జయసింహ, డి పి ఓ భాస్కర్, ఎక్జిక్యూటివ్ ఇంజనీర్లు మద్దన్న , సురేష్ , ఓర్వకల్లు తహసీల్దార్ విద్యాసాగర్,ఎంపిడిఓ తదితరులు పాల్గొన్నారు..

# పాస్టర్ల వేతనాలకు రూ. 12.82 కోట్లు విడుదల

### మే-2024 నుండి చెల్లింపు

### రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడి

**అమరావతి ఆంధ్ర ప్రగతి మార్చి20:**
రాష్ట్రంలో క్రైస్తవ పాస్టర్లకు గౌరవ వేతనాల చెల్లింపు కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.12.82 కోట్లు విడుదల చేసిందని రాష్ట్ర న్యాయ,మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. గురువారం ఈ మేరకు అమరావతిలో ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలోని 8427 మంది పాస్టర్లకు నెలకు ఒక్కొక్కరికి రూ. 5000 ప్రకారం గౌరవ వేతనం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. గత ఏడాది మే నెల నుంచి పాస్టర్లకు గౌరవ వేతనం చెల్లింపుకు ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని తెలిపారు. ఇప్పటికే గత నెలలో రాష్ట్రంలోని ఇమాములు, మౌజాన్లకు 6నెలల గౌరవ వేతనం చెల్లింపు ప్రక్రియ ను పూర్తి చేసి రూ. 45 కోట్లు చెల్లించిన విషయం తెలిసిందేనని పేర్కొన్నారు.మైనార్టీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గత ప్రభుత్వం మైనార్టీల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించడం జరిగిందని మంత్రి విమర్శించారు. మైనారిటీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికాబద్ధమైన చర్యలను అమలు చేస్తున్నదని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.






# బంతికి ఉమ్మి రాయడంపై నిషేధం తొలగింపు

ఐపీఎల్ 2025 సీజన్ మార్చి 22 నుంచి ప్రారంభంకానుంది. ఈ క్రమంలో ఫాస్ట్ బౌలర్లకు అనుకూలంగా బీసీసీఐ ఓ నిర్ణయం తీసుకుంది. బంతికి ఉమ్మి రాయడంపై ఉన్న నిషేధాన్ని తొలగించింది. గురువారం ముంబయిలో ఐపీఎల్ కెప్టెన్ల సమావేశం జరిగింది. మెజారిటీ కెప్టెన్‌లు బంతికి లాలజలం రాయడంపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేయాలనే ప్రతిపాదనకు అంగీకరించారు. దీంతో బీసీసీఐ తాజా నిర్ణయం తీసుకుంది. బంతిని రివర్స్ స్వింగ్ చేసే క్రమంలో పేసర్లు ఉమ్మిని బంతికి రాస్తుంటారు. ప్రధానంగా టెస్టు క్రికెట్లో దీని ప్రభావం ఎక్కువ. కానీ, కరోనా సమయంలో ఐసీసీ బంతిపై ఉమ్మి రాయడాన్ని నిషేధించింది. తర్వాత ఐపీఎల్‌లోనూ దీన్ని అమలు చేశారు. భారత స్టార్ పేసర్ మహ్మద్ షమి, టిమ్ సౌథీతో పాటు చాలా మంది పేసర్లు ఈ మధ్య ఉమ్మిపై నిషేధాన్ని తొలగించాలని డిమాండ్ చేశారు. ఐపీఎల్‌లో నిషేధం ఎత్తివేయడం వల్ల ఐసీసీ కూడా ఆ దిశగా చర్యలు తీసుకోక తప్పకపోవచ్చు. కోవిడ్ పరిస్థితుల నేపథ్యంలో సలైవా వాడటంపై నిషేధం విధించారని, ఇప్పుడు పరిస్థితులు మెరుగు పడిన నేపథ్యంలో తిరిగి ఆ వెసులుబాటును కల్పించాలని పలువురు క్రికెటర్లు కోరుతున్నారు. భారత్ వెటరన్ మహ్మద్ షమీ, సౌతాఫ్రికా మాజీ పేసర్ వెర్నన్ ఫిలాండర్, న్యూజిలాండ్ మాజీ కెప్టెన్ టిమ్ సౌతీ ఈ వెసులుబాటును కలిపించాలని ఐసీసీని డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఐపీఎల్లో ఈ వెసులుబాటును కల్పించడం, చాలామంది బౌలర్లు ఊరట కలిగించనుంది. నిజానికి టెస్టుల్లో ఈ వెసులుబాటు వల్ల ఎక్కువ ప్రయోజనం కలుగుతుంది. అయితే వైట్ బాల్ క్రికెట్లో కూడా ఎంతో కొంత ప్రయోజనం ఉంటుందనే నేపథ్యంలోనే ఐపీఎల్ యాజమాన్యం ఈ నిర్ణయం వైపు మొగ్గు చూపిందనే టాక్ నడుస్తోంది. ఇప్పటివరకు డీఆరెస్ అంటే డెసిషన్ రివ్యూ సిస్టమ్ ను కేవలం ఔట్, నాటౌట్ , నోబాల్, వైడ్ బాల్ వరకే లీగ్ లో వాడేవారు. ఈ ఎడిషన్ నుంచి హైట్ వైడ్ బాల్ కు కూడా వాడనున్నట్లు తెలుస్తోంది. బ్యాటర్ పై నుంచి బంతి వెళ్లినప్పుడు అది వైడ్ బాల్, అవునో కాదో తేల్చేందుకు డీఆరెస్ ను వాడేందుకు ఆటగాళ్లకు అనుమతి లభించనుంది. ఈ క్రమంలో ఆట మరింత ఆసక్తిగా మారనుంది. తాజాగా ఈ నిబంధన గురించి కూడా మీటింగ్ లో చర్చించే అవకాశముంది. అన్నీ అనుకున్నట్లుగా జరిగితే, ఈ నిబంధనను అమలు పరిచే అవకాశాలే ఎక్కువగాఉన్నాయి. ఈనెల 22 నుంచి ఐపీఎల్ ప్రారంభమవుతుండగా, తొలి మ్యాచ్ లో డిఫెండింగ్ చాంపియన్ కోల్ కతా నైట్ రైడర్స్ తో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు.. కోల్ కతా లోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా తలపడనుంది.

# మైదానంలో నాకు అండగా నిలవండి

ఐపీఎల్ 2025 సీజన్ నేపథ్యంలో ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా తమ అభిమానులకు ఓ అభ్యర్థన చేశాడు. ఈ సారి తాను మైదానంలోకి అడుగుపెట్టినప్పుడు హేళన చేయకుండా అండగా నిలవాలని కోరాడు. బ్యాటింగ్ చేసే సమయంలో.. టాస్ సందర్భంగా మైదానంలోకి వచ్చినప్పుడు తనను ఎంకరేజ్ చేయాలని రిక్వెస్ట్ చేశాడు. ఐపీఎల్ 2024 సీజన్‌లో హార్దిక్ పాండ్యాను సొంత అభిమానులే గేలి చేసిన సంగతి తెలిసిందే. రోహిత్ శర్మను కాదని ముంబై ఇండియన్స్ సారథ్య బాధ్యతలను హార్దిక్ పాండ్యాకు కట్టబెట్టడాన్ని వారు జీర్ణించుకోలేకపోయారు. సీజన్ మొత్తం అతనిపై విమర్శలు గుప్పించారు. టాస్ సమయంలో.. బ్యాటింగ్ చేసేటప్పుడు రోహిత్ అని గట్టిగా అరుస్తూ దారుణంగా అవమానించారు. కెప్టెన్సీ ఆఫర్‌తోనే గుజరాత్ టైటాన్స్ నుంచి ముంబై ఇండియన్స్‌లోకి వచ్చాడని, హార్దిక్ కారణంగానే రోహిత్ సారథ్యం కోల్పోయాడని ఫ్యాన్స్ ఆగ్రహానికి గురయ్యారు. ఆ సీజన్‌లో ముంబై ఇండియన్స్ దారుణంగా విఫలమై పాయింట్స్ టేబుల్‌లో అట్టడుగు స్థానంలో నిలిచింది. సొంత అభిమానుల చేత ఘోర అవమానానికి గురైన హార్దిక్ పాండ్యా తీవ్ర మానసిక క్షోభను అనుభవించాడు. ఈ విపత్కర పరిస్థితుల నుంచి అద్భుతంగా పుంజుకొని టీమిండియా టీ20 ప్రపంచకప్ 2024, ఛాంపియన్స్ ట్రోఫీ 2025 గెలవడంలో కీలక పాత్ర పోషించాడు. మరోవైపు ముంబై ఇండియన్స్ కూడా హార్దిక్ పాండ్యానే కెప్టెన్‌గా కొనసాగించింది. ఐపీఎల్ 2025 సీజన్ ప్రారంభానికి ముందు మీడియాతో మాట్లాడిన హార్దిక్ పాండ్యా అభిమానులను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశాడు. 'నేను బ్యాటింగ్‌కు వచ్చినప్పుడు నన్ను ప్రోత్సహించండి. నేను సిక్స్ కొట్టినప్పుడు గట్టిగా అరుస్తూ మరింత మద్దతు తెలపండి. టాస్ కోసం వచ్చినప్పుడు.. బౌలింగ్ చేస్తున్నప్పుడు కూడా నాకు అండగా నిలవండి. వాంఖడే స్టేడియంలో ముంబై ఇండియన్స్ జెర్సీ కలర్ తప్పా మరే రంగును చూడకూడదనుకుంటున్నా. మిమ్మల్ని నేను కోరేది ఒక్కటే.'అని హార్దిక్ పాండ్యా చెప్పుకొచ్చాడు. ఈ వ్యాఖ్యలు గతేడాది అతనికి జరిగిన అవమానాన్ని మరిచిపోలేదనే విషయాన్ని సూచిస్తున్నాయి. నిషేధం కారణంగా చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగే తొలి మ్యాచ్‌కు హార్దిక్ పాండ్యా దూరమయ్యాడు. అతని స్థానంలో సూర్యకుమార్ యాదవ్ జట్టును నడిపించనున్నాడు.



# ఐపీఎల్ల్ కెప్టెన్ల గ్రూప్ ఫొటోలు



రెండు నెలల పాటు క్రికెట్ వినోదం అందించేందుకు ఐపీఎల్ 18వ సీజన్ వచ్చేస్తోంది. మరో రెండ్రోజుల్లో ఐపీఎల్-2025 టోర్నీకి తెరలేవనుంది. 10 జట్లు పాల్గొనే ఈ క్యాష్ రిచ్ లీగ్ లో ఎంటర్టైన్మెంట్ గ్యారంటీ అని చెప్పొచ్చు. మార్చి 22న ప్రారంభం కానున్న ఐపీఎల్.... మే 25న జరిగే ఫైనల్ తో ముగియనుంది. తాజాగా ఐపీఎల్ జట్ల కెప్టెన్ లతో ఫొటో షూట్ నిర్వహించారు. శ్రేయాస్ అయ్యర్ (కోల్ కతా నైట్ రైడర్స్), రజత్ పటిదార్ (రాయల్ చాలెంజర్స్ బెంగళూరు), సంజూ శాంసన్ (రాజస్థాన్ రాయల్స్), పాట్ కమిన్స్ (సన్ రైజర్స్ హైదరాబాద్), అజింక్యా రహానే (పంజాబ్ కింగ్స్), శుభ్ మన్ గిల్ (గుజరాత్ టైటాన్స్), హార్దిక్ పాండ్యా (ముంబయి ఇండియన్స్), రిషబ్ పంత్ (ఢిల్లీ క్యాపిటల్స్), రుతురాజ్ గైక్వాడ్ (చెన్నై సూపర్ కింగ్స్), అక్షర్ పటేల్ (లక్నో సూపర్ జెయింట్స్) ఈ ఫొటో షూట్ లో పాల్గొన్నారు. ఐపీఎల్-2025తో కలిసి ఫొటోలకు పోజులిచ్చారు. ఆసక్తికర అంశం ఏమిటంటే... సన్ రైజర్స్ హైదరాబాద్ కు తప్ప మిగతా జట్లన్నింటికీ భారత ఆటగాళ్లే కెప్టెన్లుగా ఉన్నారు. హైదరాబాద్ టీమ్ కు ఆసీస్ ఆటగాడు కమిన్స్ కెప్టెన్ గా ఉన్నాడు.

# హెచ్ సీఏలో భారీ అవినీతి..

## రూ.90లక్షలకుపైగా నిధుల దుర్వినియోగం

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్ సీఏ)లో భారీ అవినీతి జరిగింది. ఉప్పల్ రాజీవ్ గాంధీ స్టేడియానికి సంబంధించి కొనుగోళ్లలో క్విడ్ ప్రోకో జరిగిందని తాజాగా ఈడీ జరిపిన విచారణలో తేలింది. రూ.90లక్షలకుపైగా నిధుల దుర్వినియోగం జరిగినట్లు తెలుస్తోంది. అప్పటి హెచ్ సీఏ వైస్ ప్రెసిడెంట్, ట్రెజరర్ సురేందర్ అగర్వాల్ కుటుంబంతో ఈ కుంభకోణానికి సంబంధాలు ఉన్నట్లు తేలింది. క్రికెట్ బాల్స్, జిమ్ పరికరాలు, బకెట్ కుర్చీల కొనుగోళ్లలో క్విడ్ ప్రోకో జరిగినట్టు గుర్తించింది. కాంట్రాక్ట్ కంపెనీల నుంచి సురేందర్ అగర్వాల్ కుటుంబ సభ్యుల అకౌంట్లకు మనీలాండరింగ్ జరిగినట్టు ఆధారాలు గుర్తించింది. దీంతో సురేందర్ అగర్వాల్, ఆయన భార్య, కొడుకు, కోడలికి చెందిన రూ.51.29 లక్షల విలువైన ఆస్తులను సీజ్ చేసింది. ఈ మేరకు ఈడీ హైదరాబాద్ జోనల్ ఆఫీస్ తాజాగా ప్రకటన వెలువరించింది. భారత మాజీ కెప్టెన్ అజహరుద్దీన్ హెచ్‌సీఏ ప్రెసిడెంట్‌గా ఉన్న సమయంలో వైస్ ప్రెసిండెంట్, ట్రెజరర్‌గా సురేందర్ అగర్వాల్ వ్యవహరించారు. వీరి హయాంలో 2019%-%2022 సంవత్సరాలకు గాను బీసీసీఐ నిధులు మంజూరు చేసింది. ఆ నిధులతో ఉప్పల్ రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో అవసరమైన క్రికెట్ బాల్స్, జిమ్ పరికరాలు, బకెట్ కుర్చీలు, అగ్నిమాపక పరికరాలు పర్చేజ్ చేశారు. అయితే ఈ నిధుల్లో భారీగా అక్రమాలు జరిగినట్టు అప్పటి ఫోరెన్సిక్ ఆడిట్ రిపోర్ట్‌లో వివరాలు బయటకు వచ్చాయి. దీంతో 2023 అక్టోబర్‌లో హెచ్‌సీఏ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఉప్పల్ పోలీసులు నాలుగు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన ఈడీ.. మనీలాండరింగ్ కోణంలో నిధుల దుర్వినియోగంపై దర్యాప్తు చేసి, వివరాలు సేకరించింది. ఉప్పల్ స్టేడియానికి పరకరాల సప్లయ్ చేసేందుకు సారా స్పోర్ట్స్, ఎక్సలెంట్ ఎంటర్‌ప్రైజెస్, బాడీ డ్రెంచ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలకు కాంట్రాక్టులు ఇచ్చారు. సాధారణం కంటే కుట్రపూరితంగా అధిక ధరలతో లావాదేవీలు నిర్వహించడంతో, ఇలా అక్రమంగా వచ్చిన లాభాలు ఆయా కంపెనీల నుంచి సురేందర్ కుటుంబ సభ్యులకు బదిలీ అయ్యాయి. సురేందర్ భార్య పేరుతో ఉన్న కేబీ జ్యువెలర్స్‌కు, ఆయన కొడుకు అక్షిత్ అగర్వాల్ వ్యక్తిగత బ్యాంక్ అకౌంట్లకు సారా స్పోర్ట్స్ అకౌంట్ నుంచి రూ.17 లక్షలు జమ అయ్యాయి.




అలాగే మరో సంస్థ ఎక్సలెంట్ ఎంటర్‌ప్రైజెస్ ద్వారా అక్షిత్ అకౌంట్‌కు రూ. 21.86 లక్షలు డిపాజిట్ అయ్యాయి. అలాగే బాడీ డ్రెంచ్ ఇండియా అకౌంట్ నుంచి రూ. 52 లక్షలు బదిలీ అయ్యాయని దర్యాప్తులో తేలింది. ఇలా క్విడ్ ప్రో కో విధానంలో సురేందర్ కుటుంబ సభ్యులకు మొత్తం రూ. 90.86 లక్షలు చేరినట్టు ఆధారాలు సేకరించింది. దీని అధారంగా కేసు నమోదు చేసిన ఈడీ, దర్యాప్తు చేస్తోంది. అయితే తాజాగా ఈ కుంభకోణంపై క్రికెట్ ప్రేమికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే దేశవాళీలో హైదరబాద్ జట్టు ఆటతీరు అంతంతమాత్రమేనని, ఇక ఇలాంటి కుంభకోణాలతో అటు హైదరాబాద్, ఇటు తెలంగాణ పరువు మంట కలిసిందని వాపోతున్నరు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# అమెరికాలో వడ్డీరేట్లు యథాతథం

వాషింగ్టన్: కీలక వడ్డీరేట్లను 4.25-4.5న వద్దే యథాతథంగా కొనసాగించాలని అమెరికా కేంద్ర బ్యాంకు ఫెడ్ రిజర్వు నిర్ణయించింది. బ్యాంకు చైర్మన్ జెరోం పోవెల్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. అయితే ఆర్థిక పరిస్థితులు విషమిస్తే ఈ సంవత్సరం రెండు విడతలుగా వడ్డీరేట్ల కోత ఉండే అవకాశం ఉందని స్పష్టమైన సంకేతాలిచ్చింది. ట్రంప్ వాణిజ్య సుంకాల నేపథ్యంలో తలెత్తే పరిస్థితులపై స్పష్టత ఏర్పడే వరకు వడ్డీరేట్ల తగ్గింప జోలికి పోకపోవడమే మంచిదని ఫెడ్ రిజర్వు నిర్ణయించినట్టు భావిస్తున్నారు.

# ఉద్యోగులకు అమెజాన్ భారీ షాక్..

## 14 వేల మంది తొలగింపునకు రంగం సిద్ధం!

ప్రముఖ ఈ కామర్స్ సంస్థ అమెజాన్ తమ ఉద్యోగులకు భారీ షాక్ ఇచ్చేందుకు రెడీ అయింది. మొత్తం 14 వేల మంది ఉద్యోగుల తొలగింపునకు సిద్ధమైంది. సంస్థ తాజా నిర్ణయంతో ఏడాదికి రూ. 210 కోట్ల నుంచి రూ. 360 కోట్ల వరకు ఆదా అవుతాయని భావిస్తోంది. కంపెనీ పునర్వ్యవస్థీకరణలో భాగంగా అమెజాన్ ఈ నిర్ణయం తీసుకుంది.తొలగింపులన్నీ మేనేజర్ స్థాయిలోనే ఉంటాయని సమాచారం. కంపెనీ పునర్వ్యవస్థీకరణలో భాగంగా అమెజాన్ ఇటీవల కమ్యూనికేషన్స్, సస్టెయిన్‌బిలిటీ విభాగాల్లో ఉద్యోగులను తొలగించింది. ఇప్పుడు మరో 14 వేల మందిపై వేటుకు రంగం సిద్ధం చేసింది. 2022, 2023 సంవత్సరాల్లో అమెజాన్ ఏకంగా 27 వేల మంది ఉద్యోగులను ఇంటికి పంపింది.






# ఉక్కు దిగుమతులపై 12% సుంకం!

## కేంద్ర వాణిజ్య శాఖ సిఫారసు

న్యూఢిల్లీ: దేశీయ ఉక్కు తయారీదారుల ప్రయోజనాలను పరిరక్షించేందుకు విదేశాల నుంచి దిగుమతయ్యే కొన్ని స్టీల్ ఉత్పత్తులపై 200 రోజులపాటు 12 శాతం తాత్కాలిక రక్షణ సుంకం విధించాలని కేంద్ర వాణిజ్య శాఖకు చెందిన దర్యాప్తు విభాగం డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ట్రేడ్ రెమిడీస (డీజీటీఆర్) సిఫారసు చేసింది. పలు పరిశ్రమల్లో ఉపయోగించే నాన్ అల్లాయ్, అల్లాయ్ స్టీల్ ఫ్లాట్ ఉత్పత్తుల దిగుమతులు ఒక్కసారిగా పెరగడంతో ఇండియన్ స్టీల్ అసోసియేషన్ చేసిన ఫిర్యాదు మేరకు గత ఏడాది డిసెంబరులో డీజీటీఆర్ దర్యా ప్తు ప్రారంభించింది. ఈ ఉత్పత్తుల దిగుమతు లు ఆకస్మికంగా, వేగం గా పెరిగాయని, ఇది దేశీయ స్టీల్ తయారీదారులకు నష్టం చేకూర్చే ప్రమాదం ఉందని డీజీటీఆర్ ప్రాథమిక దర్యాప్తులో తేలింది.దేశీయ సంస్థల ప్రయోజనాలను కాపాడేందుకు విదేశాల నుంచి దిగుమతి అవుతున్న స్టీల్ ఉత్పత్తులపై 12 శాతం సుంకం విధించాలని ఈనెల 18న జారీ చేసిన నోటిఫికేషన్‌లో డీజీటీఆర్ సిఫారసు చేసింది. ఈ ప్రతిపాదనపై కేంద్ర ఆర్థిక శాఖ తుది నిర్ణయం తీసుకోనుంది.

స్టీల్ స్టాక్స్ జూమ్: ఈ ప్రతిపాదనతో బుధవారం స్టీల్ రంగ కంపెనీల షేర్లు భారీగా పుంజుకున్నాయి. ఎన్ఎండీసీ షేరు ఏకంగా 6.88 శాతం ఎగబాకింది. సెయిల్ 3.99 శాతం, టాటా స్టీల్ 2.52 శాతం, జేఎసడబ్ల్యూ స్టీల్ 1.33 శాతం, జిందాల్ స్టెయిల్‌నెస్ 1.15 శాతం, జిందాల్ స్టీల్ అండ్ పవర్ 0.25 శాతం పెరిగాయి.

# భారత్ లో ట్రంప్ రియల్ ఎస్టేట్ కంపెనీ

ట్రిబెకా డెవలపర్స్, కుందన్ స్పేసెస్ సహకారంతో ప్రాజెక్టు ప్రారంభించిన ట్రంప్ ఆర్గనైజేషన్
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రియల్ ఎస్టేట్ సంస్థ భారత్‌లో కాలుమోపుతోంది. తన వ్యాపార కార్యకలాపాలను విస్తరించే క్రమంలో భాగంగా మొదటి ట్రంప్ బ్రాండెడ్ వాణిజ్య రియల్ ఎస్టేట్ ప్రాజెక్టు భారత్‌లోని పూణెలో అడుగు పెట్టింది.
గత కొన్ని దశాబ్దాలలో భారతదేశంలో తన మార్కెట్‌కి ప్రాధాన్యతను పెంచుకోవడానికి ట్రంప్ ఆర్గనైజేషన్ ప్రయత్నిస్తోంది. ట్రంప్ బ్రాండ్‌కి భారతదేశం అతిపెద్ద రియల్ ఎస్టేట్ మార్కెట్‌గా నిలిచింది. ఈ క్రమంలో భారత్‌లోని ట్రిబెకా డెవలపర్స్‌ను భాగస్వామిగా చేసుకుంది. ట్రిబెకా డెవలపర్స్ గతంలో దేశంలోని నాలుగు నగరాల్లో నివాస ప్రాజెక్టులను అభివృద్ధి చేసింది.
ఇప్పుడు 289 మిలియన్ డాలర్లకు పైగా అమ్మకాల లక్ష్యంతో కుందన్ స్పేసెస్ రియల్ ఎస్టేట్ కంపెనీతో సహకారంతో పూణెలో ట్రంప్ వరల్డ్ సెంటర్ ప్రాజెక్టును ట్రిబెకా ప్రారంభించింది. ఈ ప్రాజెక్టు నాలుగేళ్లలో పూర్తవుతుందని ట్రిబెకా డెవలపర్స్ వ్యవస్థాపకుడు కల్పేష్ మెహతా తెలిపారు.





# బాలీవుడ్‌కు ఫిక్స్ అయిన తాప్సీ

సొట్ట బుగ్గల సుందరి తాప్సీ పన్నుకు యాక్టింగ్ లైఫ్, కెరీర్ ఇచ్చిందే సౌత్ ఇండస్ట్రీ. ముఖ్యంగా టాలీవుడ్ ఆమెకు స్టార్డ్ డమ్ ఇచ్చింది. ఝుమ్మందినాదంతో ఎంట్రీ ఇచ్చిన ఈ ఢిల్లీ డాల్ ప్రభాస్, ధనుష్, వెంకటేశ్, గోపీచంద్, రవితేజ, మోహన్ లాల్, అజిత్ లాంటి సౌత్ స్టార్లతో జోడీ కట్టింది. అంతలో బాలీవుడ్ రమ్మంటే అక్కడకు వెళ్లిపోయింది. ఇక అప్పటి నుండి మేడమ్‌లో ఒరిజినాలిటీ- బయటకు వచ్చింది. నార్త్ బెల్ట్‌కు వెళ్లి టాలీవుడ్‌పై నోరు పారేసుకోవడంతో స్టార్స్‌తో నటించే ఛాన్స్ పొగొట్టు-కున్నట్లయ్యింది. బాలీవుడ్ వెళ్లాక లేడీ ఓరియెంట్ చిత్రాలతో పాపులర్ అయ్యింది తాప్సీ. పింక్, నామ్ షబానా, తప్పడ్, హసీనా దిల్ రుబా, బద్లా లాంటి సినిమాలో ఆమె ఇమేజ్ ఎక్కడికో వెళ్లిపోయింది. ఈ మధ్యలో తెలుగులో సినిమాలు చేసింది కానీ అవి పెద్దగా ఆడలేదు. ఆనందో బ్రహ్మ తర్వాత చేసిన ఏ తెలుగు సినిమా హిట్ కాలేదు. 2022 తర్వాత మిషన్ ఇంపాజిబుల్ చేశాక టాలీవుడ్ వైపు తొంగి చూడలేదు సొట్టబుగ్గలసుందరి. పూర్తి సేవలు బీటౌన్‌కే అందిస్తోంది. కెరీర్ స్టార్ట్ చేసిన దశాబ్దం దాటిన నార్త్ బెల్ట్‌లో త్రీ ఖాన్స్‌లో కేవలం షారూఖ్‌తో జోడీ కట్టింది తాప్సీ. సీనియర్ల కంటే జూనియర్లే బెటర్ అనుకుందేమో ఎక్కువగా యంగ్ హీరోలతో యాక్ట్ చేసింది. ప్రస్తుతం ఆమె చేతిలో రెండు ప్రాజెక్టులున్నాయి. ప్రతీక్ గాంధీ సరసన హో లడకీ హై కహాన్. ఇస్వాక్ సింగ్‌తో గాంధారీ చేస్తోంది బ్యూటీ. రీసెంట్లీ- గాంధారీ షూటింగ్ కంప్లీట్ చేసుకుంది. త్వరలో నెట్ ఫ్లిక్స్‌లో ప్రసారం కానుంది. మరీ బాలీవుడ్ సినిమాలతో బిజీగా ఉన్న తాప్సీ.. ఇక టాలీవుడ్ కు టాటా చెప్పేసినట్లేనా..అన్న ప్రచారం సాగుతోంది.

# జాక్ నుంచి కిస్ సాంగ్ విడుదల



సిద్ధు జొన్నలగడ్డ కథానాయకుడిగా.. బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'జాక్' . వైష్ణవి చైతన్య కథానాయిక. బీవీఎస్ఎన్ ప్రసాద్ నిర్మాణంలో ఏప్రిల్ 10న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రంలోని కిస్ సాంగ్‌ను గురువారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా చిత్ర బృందం ఆసక్తికర విషయాలు పంచుకుంది. ప్రతి మనిషికి ఒక గోల్ ఉంటుంది. దాన్ని ఎలా సాధిస్తామనేది ముఖ్యం. అదే ఈ సినిమాలో చూపించారు. ఆడియన్స్‌కు వినోదాన్ని పంచడమే మా ముఖ్య ఉద్దేశం. 'ఆరెంజ్' సినిమాలో ఒక పాత్రలో నటించాను. ఇన్నేళ్ల తర్వాత బొమ్మరిల్లు భాస్కర్‌తో పని చేయడం అప్పటి రోజుల్ని గుర్తు చేసిందని సిద్ధూ జొన్నలగడ్డ అన్నారు. ఇంకా ఆయన మాట్లాడుతూ ప్రతి హీరో కెరీర్‌లో ఒక ప్రత్యేక పాత్ర ఎప్పటికీ గుర్తుండిపోతుంది. నా కెరీర్‌కు టిల్లు పాత్ర అలా గుర్తుండిపోతుంది. రామ్‌చరణ్‌తో కలిసి 'ఆరెంజ్' సినిమాలో నటించాను. భవిష్యత్తులో అవకాశం వస్తే కచ్చితంగా చేస్తాను. ఆయనంటే నాకు చాలా ఇష్టం. నేను దర్శకుడి ప్రతిభ చూస్తాను. ఆయన హిట్ సినిమాలు తీస్తున్నారా, లేదా అని నేనెప్పుడూ ఆలోచించలేదు. బొమ్మరిల్లు భాస్కర్ తీసిన ప్రతి సినిమా కొత్తగానే ఉంటుంది. ఆ నమ్మకంతోనే ఈ సినిమా చేశానని అన్నారు.

# జాన్వీ కపూర్ కు 'అత్తమ్మాస్ కిచెన్' కిట్ అందించిన ఉపాసన

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ అర్ధాంగి ఉపాసన, ఆమె అత్తగారు సురేఖ కొణిదెల జాయింట్ గా అత్తమ్మాస్ కిచెన్ పేరిట తెలుగు ఆహార ఉత్పత్తుల బిజినెస్ ప్రారంభించడం తెలిసిందే. ప్రస్తుతం రామ్ చరణ్... బుచ్చిబాబు సానా దర్శకత్వంలో ఆర్సీ16పేరిట ఓ స్పోర్ట్స్ ఓరియెంటెడ్ మూవీ చేస్తున్నారు. ఇందులో బాలీవుడ్ ముద్దుగుమ్మ జాన్వీ కపూర్ హీరోయిన్. ఈ చిత్రం షూటింగ్ కోసం హైదరాబాద్ వచ్చిన జాన్వీకి అత్తమ్మాస్ కిచెన్ నుంచి ఓ కిట్ బాక్స్ అందింది. ఈ బాక్స్ ను ఉపాసన స్వయంగా అందించడం విశేషం. రామ్ చరణ్, జాన్వీ, ఉపాసన ఆర్డర్ బుక్ చేస్తే... ఇవాళ డెలివరీ ఇచ్చినట్టు అత్తమ్మాస్ కిచెన్ ఇన్ స్టాగ్రామ్ ద్వారా వెల్లడించింది. ఇంతకీ ఆర్సీ 16 సెట్స్ పై ఏం వండబోతున్నారు?... వేచి చూడండి! అంటూ ఆ పోస్టులో పేర్కొన్నారు



# 'చీకటి గ్రహాల ఎంపురాన్'గా మోహన్‌లాల్

మోహన్‌లాల్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న చిత్రం 'లూసిఫర్2: ఎంపురాన్. పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకత్వంలో ముస్తాబవుతోంది. 2019లో విడుదలై బ్లాక్‌బస్టర్ సొంతం చేసుకున్న 'లూసిఫర్'కు సీక్వెల్‌గా ఇది రానుంది. తాజాగా 'లూసిఫర్'లోని ఓ సన్నివేశం గురించి పృథ్వీరాజ్ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. లూసిఫర్' సినిమా మొత్తానికి మోహన్‌లాల్ ఎంట్రీ సన్నివేశం హైలైట్‌గా నిలిచింది. ఆ సన్నివేశానికి రజనీకాంత్ స్ఫూర్తి అని దర్శకుడు తెలిపారు. 'మోహన్‌లాల్ అంటే ఎవరో చెప్పడానికి లూసిఫర్‌లో ఒక్క సన్నివేశం సరిపోతుంది. ఆ ఎంట్రీ సీన్ మొత్తాన్ని రజనీకాంత్ గురించి విన్న కథను స్ఫూర్తిగా తీసుకొని తెరకెక్కించాను. రజనీ నివాసం ఉండే పోయెస్ గార్డెన్ వీధిలో ఎప్పుడూ ఎలా ఉంటుందో ఒక వార్తా కథనంలో చదివాను. ఆ కథనాన్ని చదివిన తర్వాత రజనీకాంత్‌ని స్ఫూర్తిగా తీసుకొని ఒక సీన్ రాశాను. అదే మోహన్‌లాల్ ఎంట్రీ- సీన్. సినిమాలో దానికి మంచి ఆదరణ లభించిందని చెప్పారు.




రజనీకాంత్‌కు పృథ్వీరాజ్ వీరాభిమాని అని తెలిసిందే. గతంలోనూ ఎన్నో సందర్భాల్లో రజనీకాంత్‌పై తనకున్న అభిమానాన్ని వ్యక్తంచేశారు. 'లూసిఫర్ 2' -ట్రైలర్‌ను కూడా ఆయన మొదట రజనీకాంత్‌కు చూపించారు. రజనీ ఈ ట్రైలర్ చూసి తననెంతో ప్రశంసించారని ఆ మాటలు ఎప్పటికీ మర్చిపోలేనని ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. తాను రజనీ సినిమాకు దర్శకత్వం వహించే అవకాశం కోసం ఎదురుచూస్తున్నట్లు- చెప్పారు. ఒకసారి ఆ అవకాశం వచ్చినా డేట్స్ సర్దుబాటు- చేయలేక డైరెక్ట్ చేయలేకపోయినట్లు- తెలిపారు.

# సీనియర్ హీరోని ఫాలో అవుతున్న నితిన్



ఈ రోజుల్లో సినిమా ఆడియన్స్ వరకు వెళ్లాలంటే ప్రమోషన్స్ చాలా కీలకంగా మారాయి. అయితే ఏదో టీమ్ మొత్తం కలిసి ఒక ఇంటర్వ్యూ చేసి యూట్యూబ్ లో రిలీజ్ చేస్తే ఇప్పుడు ప్రేక్షకులు చూడటం లేదు. సినిమా లానే ప్రమోషన్స్ కూడ కొత్తగా ఉండాలనుకుంటున్నారు.

దీంతో సినిమాను ప్రమోట్ చేయడం చిత్ర యూనిట్ కు పెద్ద సవాలుగా మారింది.సినిమాపై బజ్ ను పెంచడం దగ్గర నుంచి అందరూ మూవీ గురించి మాట్లాడుకుని ఆడియన్స్ ను థియేటర్ల వరకు రప్పించేవి ప్రమోషన్సే. బాక్సాఫీస్ ఓపెనింగ్స్ విషయంలో కూడా ప్రమోషన్స్ కీలక పాత్ర పోషిస్తుండటంతో చిన్న సినిమా నుంచి పెద్ద సినిమా వరకు ప్రతీ ఒక్కరూ తమ మూవీ ప్రమోషన్స్ లో యాక్టివ్ గా పాల్గొంటూ సినిమాను ప్రమోట్ చేస్తున్నారు.సినీ ఇండస్ట్రీలో 40 ఏళ్లుగా అగ్ర హీరోగా కొనసాగుతున్న వెంకటేష్ సైతం రీసెంట్ గా తన సంక్రాంతికి వస్తున్నాం సినిమా ప్రమోషన్స్ లో చురుగ్గా పాల్గొని ప్రమోషన్స్ అనేవి సినిమా సక్సెస్ పై ఎలాంటి ఇంపాక్ట్ చూపుతాయో తెలియచేశారు. కేవలం ప్రమోషన్స్ వల్లే సంక్రాంతికి వస్తున్నాం సూపర్ హిట్ నుంచి భారీ బ్లాక్ బస్టర్ అయిందని చెప్పొచ్చు.ఇప్పుడు వెంకటేష్ ను చూసి టాలీవుడ్ యంగ్ హీరో నితిన్ కూడా అదే దారిలో వెళ్తున్నాడు. రియల్ లైఫ్ లో చాలా రిజర్వ్ గా ఉండే నితిన్ తన తాజా చిత్రం రాబిన్‌హుడ్ ప్రమోషన్స్ కోసం తెగ కష్టపడుతున్నాడు. ఎప్పుడూ లేదని కాలేజ్ టూర్లు, మాల్స్ కు వెళ్లడం, వివిధ ఈవెంట్స్ కు వెళ్లడం, ఆఖరికి స్టేజ్ పై డ్యాన్సులు కూడా చేస్తున్నాడు.వెంకటేష్ లానే చిత్ర యూనిట్ తో కలిసి నితిన్ ఫన్నీ ఇంటర్వ్యూలు, పాడ్ కాస్ట్‌లు చేస్తూ ప్రమోషన్స్ ద్వారా కూడా మంచి ఫన్ అందిస్తున్నాడు. మరి వెంకీ దారిలో వెళ్తున్న నితిన్ కు, ఆయన లానే ఆ స్థాయి సక్సెస్ దక్కుతుందా లేదా అనేది తెలియాలంటే రాబిన్ హుడ్ రిలీజ్ వరకు ఆగాల్సిందే. వెంకీ కుడుముల దర్శకత్వం వహించిన రాబిన్ హుడ్ మూవీలో శ్రీలీల హీరోయిన్ గా నటించగా మార్చి 27న మూవీ ప్రేక్షకుల ముందుకొస్తుంది.

# తల్లిగా షూటింగ్‌లో పాల్గొనడం సవాలే :దీపిక

బాలీవుడ్ నటి దీపికా పదుకొణె గతేడాది ఆడబిడ్డకు జన్మనిచ్చిన విషయం తెలిసిందే. తన బిడ్డతో కొంతకాలంగా సరదాగా గడిపిన దీపికా తిరిగి షూటింగ్‌లలో పాల్గొనేందుకు సన్నద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో తల్లిగా తన కుమార్తెతో సమయం గడపడం, చిత్రీకరణలో పాల్గొనడం గురించి తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఒక తల్లిగా చిత్రీకరణలో పాల్గొనడం అనేది ఎప్పుడూ సవాలే. ప్రస్తుతం నేను నా జీవితంలో మాతృత్వపు మాధుర్యాన్ని ఆస్వాదిస్తున్నాను. ఇకపై షూటింగ్‌లలో పాల్గొనేందుకు సిద్ధమవ్వాలి. నా కుమార్తెకు తల్లిగా నా బాధ్యతలను నిర్వర్తిస్తూనే చిత్రీకరణల్లో పాల్గొనాలి. ఈ విషయంలో సలహాలు ఇచ్చేందుకు ఎంతోమంది మహిళలు ఉన్నారని నాకు తెలుసు. కానీ, ఇది నాకు అతిపెద్ద సవాలుగా కనిపిస్తోంది. దీన్ని ఎలా ఎదుర్కోవాలో ఆలోచిస్తున్నాను. కచ్చితంగా దీన్ని ఎదుర్కొంటాననే నమ్మకం నాకు ఉంది. మాతృత్వం అనేది గొప్ప అనుభూతి. ఇది నేను ఎంచుకొనే సినిమాలపై ప్రభావం చూపుతుందని నాకు తెలుసు. నేను తల్లి కాకముందు కూడా సినిమాల ఎంపికలో జాగ్రత్తలు తీసుకున్నాను. ఇకపై కూడా అలానే తీసుకుంటాను' అని దీపికా చెప్పారు. దీపికా చివరిసారిగా 'సింగం అగైన్' లో శక్తిమంతమైన పాత్రలో కనిపించారు. రోహిత్ శెట్టి దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో అజయ్ దేవ్‌గణ్, కరీనాకపూర్‌ఖాన్, రణ్‌వీర్‌సింగ్, అక్షయ్‌కుమార్‌లు కీలకపాత్రలు పోషించారు. దీనితో పాటు- గతేడాది 'కల్కి 2898 ఏడీ'లో సుమతి పాత్రలో కనిపించి సందడి చేశారు. ప్రస్తుతం దీని సీక్వెల్ పనులు జరుగుతున్నాయి.

